జాతీయ తెలుగు దినపత్రిక
PRGI No. APTEL/26/A0119,
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | మంగళవారం 6 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 06 | పేజీలు : 12 | వెల : 4/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్

- చైనాను దాటేసిన భారత్
- ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా భారత్
- 184 కొత్త పంట వంగడాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- దిగుబడి పెంచే విత్తనాల అభివృద్ధిలో కీలక ముందడుగు
- పప్పులు, నూనె గింజల ఉత్పత్తి పెంచాలని శాస్త్రవేత్తలకు సూచన

# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి

- పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా
- సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన
- కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు



**ఢిల్లీ**

పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే - మిగతా3లో



## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

- తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబు
- కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ
- తెలంగాణ సుప్రీంకోర్టుకు వెళ్లిన వేళ సీఎం కీలక వ్యాఖ్యలు

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును - మిగతా3లో



## అమెరికా నిర్బంధంలో వెనెజువెలా అధ్యక్షుడు...

- ఘాటుగా స్పందించిన చైనా
- ఇతర దేశాల సౌరభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోందన్న చైనా విదేశాంగ మంత్రి
- ఏ దేశానికి అంతర్జాతీయ జడ్జిగా వ్యవహరించే అర్హత లేదని వ్యాఖ్య
- బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ సమర్థించదన్న వాంగ్ యీ

## సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం



- నౌకా నిర్మాణం, మారిటైం సామర్థ్యం కలిగిన దేశాల్లో భారత్ ఓ కీలక అడుగు
- సముద్ర ప్రతాప్ నౌకను గోవా షిప్‌యార్డు సంస్థ నిర్మించింది
- సుమారు 60 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో సముద్ర ప్రతాప్‌ను తయారు చేశారు
- మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర , పర్యావరణ రక్షణతో పాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించనున్నది


## అత్యాచారం కేసులో దోషి.. పెరోల్‌పై 15వ సారి బయటకు వచ్చిన డేరా బాబా

- 40 రోజుల పెరోల్ పొందడంతో సునారియా జైలు నుంచి బయటకొచ్చిన గుర్మీత్
- 2017లో దోషిగా తేలినప్పటి నుంచి 15వసారి పెరోల్
- సిర్సాలోని డేరా ప్రధాన కార్యాలయంలో ఉంటాడని గుర్మీత్ అధికార ప్రతినిధి వెల్లడి



# ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారున్నారు

- తెలుగు మహాసభకు 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం హర్షించదగ్గ విషయం
- వందలాది భాషలు ఉన్నా.. ఆరు భాషలకు ప్రాచీన హోదా.. అందులో తెలుగు ఉండడం గర్వకారణం
- 3వ ప్రపంచ తెలుగు మహాసభలో సీఎం చంద్రబాబు



**గుంటూరు**

ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారు ఉన్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మాతభాషకు ఇచ్చే గౌరవ వందనమే ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరుతో వేదిక ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. వందలాది భాషలు ఉన్నా... కేవలం ఆరు భాషలకు ప్రాచీన హోదా - మిగతా3లో



## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.
- ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరు
- హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగై పోయారు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# 'ఆదరణ3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు

- బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తెస్తాం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ**

'ఆదరణ3' పథకం ద్వారా సాంకేతికతతో కూడిన ఆధునిక పనిముట్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. విజయవాడ రూరల్ గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ లో సోమవారం ఏపీ బెస్త సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లు ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తొలుత వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్వ వైభవం తీసుకువచ్చి జనాభా దామాషా ప్రకారం నిధులు - మిగతా3లో

# 50 నియోజకవర్గాల్లో హైకమాండ్‌కు ట్రబుల్స్



**విజయవాడ :** వైసీపీలో డిఫరెంట్ సినారియో. కొందరు లీడర్లు సైలెంట్ మోడ్‌లో ఉంటే.. మరికొందరు ఇప్పటి నుంచే టికెట్ రేసులో రచ్చకెక్కుతున్నారు. డబుల్స్‌తో.. వైసీపీ హైకమాండ్‌కు ట్రబుల్స్ తప్పట్లేదు. ఈ సమస్య పెద్దగానే ఉంది.. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతల మధ్య పోటీ క్యాడర్‌ను అయోమయంలో పడేస్తుంది. ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా 50 నియోజకర్గాల కుంపట్లు.. వైసీపీ పెద్దలకు తలనొప్పిగా మారాయట. వర్గపోరుకు జగన్ ఎలా చెక్ పెట్టబోతున్నారు? నేతలకు సీట్లు ఎలా అడ్జస్ట్ చేయబోతున్నారు?గతమంతా ఓ లెక్క. 2024 నుంచి ఇంకో లెక్క అన్నట్లు ఉంది వైసీపీ పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి ఫ్యాన్ పార్టీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. ఓవైపు సైలెంట్ అయిన నియోజకవర్గ ఇంచార్జ్‌లు.. మరోవైపు అయోమయంలో క్యాడర్..యాక్టీవ్‌గా లేని అధిష్టానం అన్నట్లుగా..అంతా గజిబిజి గందరగోళం అన్నట్లుగా ఉందట సీన్. ఇది చాలదన్నట్లు..అసలే ప్రతిపక్షంలో ఉన్నామంటే.. చాలా నియోజకవర్గాల్లో వర్గపోరు హెడెక్‌గా మారిందట.

50 నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరు..కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ బాధ్యతల కోసం ఓవైపు.. తాము రేసులో ఉన్నామని చెప్పుకునేందుకు నేతలు ఆరాటపడుతున్నారట. పోటాపోటీగా యాక్టివిటీ చేస్తూ..క్యాడర్‌ను డైలమాలో పడేస్తున్నారట. దాదాపు 50 నియోజకవర్గాల్లో నేతల ఆధిపత్య పోరు హైకమాండ్‌కు తలనొప్పులు తెచ్చి పెడుతోందట.2024 ఎన్నికలకు ముందు భారీగా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చేశారు జగన్. ఆ మార్పులతో వైసీపీ అనుకున్న రిజల్ట్ సాధించకపోగా..వ్యతిరేక ఫలితాలు చవి చూడాల్సి వచ్చింది. ఆ మార్పులతో ఇప్పటికీ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు. వారి మధ్య పోటీని కంట్రోల్ చేయడానికి డీలిమిటేషన్ అస్త్రం తీసుకొస్తున్నారు అధినేత జగన్.ఏపీలో నియోజకవర్గాల పెంపుపై ఆశావహులు చాలానే ఆశలు పెట్టుకున్నారు. ఇక వైసీపీలో అయితే ఆ లిస్ట్ చాలానే ఉంది. చాలా వరకు నియోజకవర్గాల్లో ఇద్దరు నేతలు..కొన్నిచోట్ల ముగ్గురు లీడర్లు పోటీ పడుతున్నారు. ఇంచార్జ్ ఒకరికి మాత్రమే అవకాశం ఉన్నా..మిగిలిన వాళ్లు సెకండ్ పవర్ సెంటర్‌గా తయారవుతున్నారు. దీంతో పార్టీ క్యాడర్, నియోజకవర్గ స్థాయి నుంచి మండల, గ్రామస్థాయి నేతలు ఎటూ తేల్చుకోలేని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. లీడర్ల టికెట్ ఫైట్‌తో వైసీపీలో రాజకీయ రచ్చకు రోడ్డెక్కుతోంది.2024 ఎన్నికలకు ముందు నియోజకవర్గాల ఇంచార్జులను పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు చేశారు జగన్. దీంతో చాలామందికి పోటీకి అవకాశం లేకుండా పోయింది. కొత్త వారికి అవకాశాలు వచ్చాయి. కొందరికి స్థాన చలనాలు కలిగాయి. అయితే ఎన్నికల్లో ఓటమితో ఇప్పుడు ఆ మార్పులే తలనొప్పిగా మారాయి. పాత కొత్త ఇంచార్జ్‌లు ఒకే నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారు. వీరికి తోడు కొత్తగా పోటీ చేయ్యాలనుకునే వారు యాడ్ అవుతున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఇంచార్జ్ కోసం ద్విముఖ త్రిముఖ పోటీ నడుస్తుంది.ఒకరు ఫిర్యాదులు, పైచేయి సాధించడం కోసం చేస్తున్న ఫీట్లు చూస్తూ పార్టీ క్యాడర్ ఎవరివైపు నడవాలో తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు, పంచాయితీలు తాడేపల్లికి ఎక్కువగా వస్తున్నాయట. అయితే వీటిపై అధినేత జగన్ నేరుగా నేతలను పిలిపించి మాట్లాడుతున్నారట. ఎక్కడెక్కడైతే ఇద్దరు, ముగ్గురు నేతలు టికెట్ కోసం పోటీ పడుతున్నారో..వాళ్లందరిపైనా డీలిమిటేషన్ అస్త్రం వాడుతున్నారట జగన్. విభేదాలతో మొదటికే మోసం వస్తుందని.. కలిసి పని చేసి పార్టీని బలోపేతం చెయాలని కోరుతున్నారట.కొత్తగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయి.. అందరికీ అవకాశాలు వస్తాయని భరోసా కల్పిస్తున్నారట జగన్. ఇప్పట్లో నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చే ఆలోచన తనకు లేదని..విభేదాలు పెట్టుకుంటే క్యాడర్ ఇబ్బంది పడతారని లీడర్లకు దిశానిర్దేశం చేస్తున్నారట. ఇక మహిళలకు సీట్లు పెరుగుతాయని.. ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని క్లాస్ తీసుకుంటున్నారట జగన్. డీలిమిషన్ అయితే సరే కాకపోతే ఈ డబుల్స్‌తో వస్తున్న ట్రబుల్స్‌ను ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్



**విజయవాడ :** తెలంగాణలో లోకల్ ఫైట్ అయిపోయింది. నెక్ట్ ఏపీలో స్థానిక సమరానికి సమయం ఆసన్నమైందన్న టాక్ వినిపించింది. దీంతో ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అయింది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేశాయికానీ ఏపీలో పంచాయతీ పోరుకు ఇంకా టైమ్ పట్టబోతోందట. ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్‌గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుంది. సరిగ్గా ఇదే టైమ్‌లో లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక సమరంపై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్న టాక్ వినిపించింది.. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేస్తోందని కూడా ప్రచారం జరిగింది.స్టేట్ ఈసీ రివ్యూలు కూడా ఏపీలో లోకల్ ఫైట్‌పై ఆసక్తిని పెంచేశాయి. కట్ చేస్తే ఏపీలో ఇప్పట్లో పంచాయతీ ఎన్నికల పోరు జరిగే అవకాశం కనిపించడం లేదంటున్నారు. గడువుకంటే ముందే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వం భావించినా, కొన్ని కారణాల వల్ల ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదట.పంచాయతీల పునర్విభజన, విలీనం పూర్తికాకపోవడం ఎన్నికల నిర్వహణకు అడ్డుగా మారిందంటున్నారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి జనగణన ప్రారంభమవుతున్నందున పంచాయతీల విభజన జరగడం లేదని, దాంతో లోకల్ ఫైట్ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటున్నారు.ఏపీలో పంచాయతీ పాలకవర్గాలకు 2026 ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువు ఉంది. పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన వరకు ఆ పంచాయతీ పరిధిలో మార్పులు, చేర్పులు చేయడం చట్టపరంగా కుదరదని చెబుతున్నారు. దీంతో జనవరిలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మార్చుకుని..పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిన తర్వాతే ఎన్నికలు పెట్టాలని నిర్ణయానికి వచ్చిందట.ప్రభుత్వ ఆలోచనల ప్రకారం వచ్చే ఏడాది జూన్ లేదా జులై నెలల్లోనే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి మూడు నెలలు ముందుగా అంటే జనవరిలోనే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచనలు కూడా ఇచ్చింది. స్టేట్ ఈసీ కూడా ఎన్నికల సన్నాహాలు స్పీడప్ చేసింది. జనవరిలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే కొన్ని రాజకీయ అంశాలు..మరికొన్ని టెక్నికల్ అంశాలు..పంచాయతీ పోరును లేట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది.ప్రభుత్వంలో పంచాయతీ పాలకవర్గాలు ఉన్నంతకాలం మార్పులు చేయరాదని చట్టం చేశారు. ప్రస్తుతం పంచాయతీల పునర్విభజనకు ఈ చట్టమే అడ్డంకిగా మారిందట. గత ఎన్నికల్లో వైసీపీ సర్పంచ్‌లను ఏకపక్షంగా గెలుచుకుంది. ఇప్పుడు కూటమి కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని ప్లాన్ చేస్తోంది.ఇందుకోసం కొన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి టీడీపీ, జనసేన నేతల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయట. కొన్ని పంచాయతీల్లో విపక్షం బలంగా ఉండటంతో వాటిని రెండుగా విడగొట్టడం లేదా దగ్గరలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 150 ప్రపోజల్స్ వచ్చినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం చేసిన చట్టంతో న్యాయ వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో..ఏప్రిల్ 2వరకు వెయిట్ చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. అప్పటి స్టేట్ ఈసీకి కొత్త కమిషనర్ వస్తాడని..కొత్త కమిషనర్ ద్వారానే ఎన్నికలు పెట్టాలనేది కూడా ఓ ఆలోచన అంటున్నారు. ఏదేమైనా ఏపీలో పంచాయతీ పోరు జూన్ లేదా జులైలోనే జరిగే అవకాశం ఉందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

# కనిపించని టెన్షన్‌లో పయ్యావుల



**అనంతపురం :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆయనకు ఆర్థిక శాఖ అప్పగించడంతో పెద్దగా బయట కనపించడం లేదు. అలాగే విపక్షాల విమర్శలపై కూడా పయ్యావుల కేశవ్ పెద్దగా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు. ప్రతి నెల మొదటి తారీఖు వచ్చే సరికి రుణాలు తీసుకు వచ్చే బాధ్యతతో పాటు అనేక రకాలమైన వత్తిళ్లతో ఆయన కొంత పాలనాపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అందుకే పయ్యావుల కేశవ్ పెద్దగా గతంలో మాదిరిగా యాక్టివ్ గా లేరని అంటున్నారు. పయ్యావుల తాను చూసే శాఖకు తాను తగిన న్యాయం చేయలేకపోతున్నానన్న ఆవేదనను కూడా సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.కేశవ్ తెలుగుదేశం పార్టీలో ఓ సీనియర్ లీడర్. దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలోను పార్టీలో కీలక నేతగా ఎదిగారు. అయితే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఓడిపోతుంటే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన విజయాలు సాధిస్తూ వస్తున్నారు. పయ్యావుల పార్టీ ప్రతిపక్షంలో ఉన్న 2004, 2009 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు ఆయన 1999, 2014లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఓడిపోయారు. 2014లో ఓడిపోయినా ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు పయ్యావుల కేశవ్ గొంతు బలంగా వినిపించేది. ఆయన పీఏసీ ఛైర్మన్ గా ఉండి కూడా 2019 లో తన గళాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినిపించడంలో ఎక్కడా తగ్గలేదు. 2024 లో ఆయన గెలిచి.. పార్టీ గెలవడంతో చంద్రబాబు నాయుడు కీలకమైన ఆర్థిక శాఖను పయ్యావుల కేశవ్ కు అప్పగించారు.పయ్యావుల కేశవ్ కు పద్దుల టెన్షన్ ఎక్కువగా ఉంది. ఈసారి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి సమానంగా తీసుకెళుతున్నారు. దీంతో రెండింటికీ నిధుల సర్దుబాటుకే సమయం సరిపోతుంది. ఎక్కువ సార్లు పయ్యావుల కేశవ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులతో పాటు రుణాలకు సంబంధించిన అనుమతులు కూడా పొందాల్సి ఉంటుంది. ఒకవైపు చంద్రబాబు, లోకేశ్ లు ఢిల్లీ వెళ్లి నిధుల కోసం తిరుగుతున్నా, పయ్యావుల కేశవ్ పై ఆర్థిక మంత్రిగా బాధ్యత ఉండటంతో ఆయన ఎక్కువ టెన్షన్ పడుతున్నట్లు తెలిసింది. పయ్యావుల అధికారంలో ఉన్నప్పుడు కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే యాక్టివ్ గా ఉన్నారన్నది పార్టీ నేతలు సయితం అంగీకరిస్తున్న విషయం. పయ్యావుల పద్దుల టెన్షన్ ఈ టెర్మ్ అంతా కొనసాగే అవకాశముంది. అందుకే చంద్రబాబు కూడా పయ్యావుల విషయంలో చూసీచూడనట్లు వదిలేస్తున్నారని వినికిడి.

## ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారున్నారు

-మొదటిపేజీ తరువాయి

లభించింది.. అందులో తెలుగు ఉండడం గర్వకారణం. ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారు. ఈ సమావేశానికి కూడా 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం హర్షించదగ్గ విషయం. కవిత్రయం నుంచి అష్టదిగ్గజాల వరకు, గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరధి వరకు ఎందరో మహానుభావులు తెలుగు భాష కోసం పని చేశారు... తెలుగు వైభవం చాటారు. వేమన, సుమతీ, భాస్కర పద్యాలు మరిచిపోలేం. పిల్లలకు తెలుగు భాష పట్ల మమకారం పెంచేలా చేయాలి... తెలుగు భాష ఎక్కడికీ పోదు... శాశ్వతంగా ఉంటుంది. అన్నమయ్య, వెంగమాంబ, మొల్ల వంటి వారు భక్తి మార్గంలోనూ తెలుగుకు వెలుగు తెచ్చారు. విశ్వనాధ సత్యనారాయణ, సినారె, రావూరి భరద్వాజ వంటివారికి జ్ఞానపీఠ అవార్డులు వచ్చాయి. తెలుగును గ్రాంధిక భాష నుంచి వ్యవహారిక భాషకు తెచ్చేందుకు గిడుగు రామ్మూర్తి చేసిన కషిని ఎన్నటికీ మరువలేం. నేను తెలుగువాడిని... నాది తెలుగుదేశం అని చాటిచెప్పిన ఎకైక నాయకుడు నందమూరి తారక రామారావు. తెలుగు వారిని మద్రాసీలని పిలిచే రోజుల్లో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్.

ఎ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని పోరాడి మరణించిన అమరజీవి పొట్టిశ్రీరాములను మరువలేం. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు... పదవిని త్యాగం చేసిన బూర్గుల కష్ణారావు ఎప్పుడూ గుర్తుంటారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు మన తెలుగువాడే. మన భాష, యాస, సంధులు, సమాసాలు, సామెతలు, పొడుపు కథలు మనకే ప్రత్యేకం. అందుకే దేశ భాషలందు తెలుసు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయులు తెలుగు భాషను కీర్తించారని వెల్లడించారు.

## 'ఆదరణ3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు

-మొదటిపేజీ తరువాయి

కేటాయిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. త్వరలోనే 'ఆదరణ3' పథకాన్ని ప్రారంభించి, ఆధునిక పనిముట్లు,టెక్నాలజీని అందిస్తామని చెప్పారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బీసీల కష్టాలను పాదయాత్రలో స్వయంగా తెలుసుకున్నారని కొనియాడారు. రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అక్రమ కేసులు, వేధింపులు జరిగాయని, బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అమరావతి రాజధాని పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో ఎన్ఆర్‌జిఎస్ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివద్ధిపై దష్టి పెడుతున్నామన్నారు. మత్స్యకారుల ధైర్యాన్ని అభినందిస్తూ, వారి వేట విరామ సమయంలో భతిని రూ. 10,000 నుండి రూ. 20,000 కు పెంచామని, ప్రమాద బీమాను రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు గుర్తుచేశారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల ఆధునికీకరణ జరుగుతోందని, మెగా డిఎస్సీ ద్వారా బీసీ వర్గాలకు చెందిన వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరిందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని దీనిలో భాగంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక వద్ధి సాధించే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అంతకుముందు డైరెక్టర్లుగా బెస్తా పవన్ కుమార్, బెస్తా శ్రీనివాసులు, బెస్తా మల్లికార్జున,బెస్తా మనోహర్, చంద్రశేఖర్, కరిమద్దెల భాస్కర్ రావు, కొడిపర్తి శ్రీధర్, మల్లె వెంకట సుబ్బయ్య, పి. అమరావతి, పి. తిరుమగళ్, పళని బొమ్మన, బెస్తా రామాంజనేయులు, సిహెచ్ సోమయ్య, టి. జి. రమేష్ బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, ఆఫ్కాఫ్ మాజీ ఛైర్మన్ కొండూరు పాల్ శెట్టి, బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

-మొదటిపేజీ తరువాయి


ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## ఫారిన్ టూరులో టీడీపీ నేతలు

**గుంటూరు :** ఎంత పెద్దవారికైనా వారికంటూ ఒక కుటుంబం, జీవితం ఉంటుంది. అది కాదనలేని సత్యం కూడా. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేరు. రాజకీయ పార్టీల అధినేతలు, ప్రభుత్వ అధినేతలు క్షణం తీరిక లేకుండా గడుపుతుంటారు. అటువంటివారు కుటుంబాలతో గడిపేది చాలా తక్కువ సమయం. అందుకే ఏడాదికి ఒకసారి.. ఆరు నెలలకు ఒకసారి కుటుంబాలతో ప్రశాంతంగా గడిపేందుకు విదేశాలకు వెళుతుంటారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న ఏదో ఒక కార్యక్రమం ఉండనే ఉంటుంది. అయితే తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా విదేశాలకు వెళ్లారు. దానిపై రాజకీయ ప్రత్యర్థులు నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. అది ఒక తప్పుగా చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ విషయంలో మీడియా అతిగా ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియా అయితే లేనిపోని ప్రచారం చేస్తూ ఉంది.తెలుగు మీడియాలో ప్రాధాన్యతాంశాలు ఎప్పుడూ మారిపోతూ ఉంటాయి. ఒకసారి వారికి తప్పుగా అనిపిస్తుంది.. మరోసారి అదే ఒప్పుగా అనిపిస్తుంది. చంద్రబాబు తన కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లారు. అంతకుముందే లోకేష్ తన భార్య, కుమారుడితో కలిసి విదేశాలకు వెళ్లారు. ప్రైవేట్ కార్యక్రమాల పేరిట తన కార్యాలయం నుంచి ఒక షెడ్యూల్ ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి తో కలిసి ఆలస్యంగా బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ఇప్పుడు కూడా విదేశీ పర్యటన అంటూ క్లారిటీ ఇచ్చారు. సీఎంవో నుంచి ప్రకటన కూడా వచ్చింది. అయితే దీనిని రాజకీయం చేయాలని చూస్తోంది ఒక సెక్షన్ ఆఫ్ మీడియా. అందులో ఏం తప్పు ఉందని మరో సెక్షన్ ఆఫ్ మీడియా చెబుతుండడం విశేషం. అయితే గతంలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు విదేశీ పర్యటనలకు వెళితే ఇదే మీడియా వ్యతిరేకించేది. అదే మీడియా మద్దతుగా ప్రచారం చేసేది. కానీ ఇప్పుడు రివర్స్ గా మారింది. ఎందుకంటే రాజకీయ ప్రాధాన్యత అంశాలు మారాయి కాబట్టి.ఏ రంగంలోనైనా బిజీగా ఉంటే వారు కొంత బడలిక తీర్చుకునేందుకు కుటుంబాలతో సహా పర్యటనలకు వెళుతుంటారు. కొంతమంది ఆలయాలను సందర్శిస్తారు. మరికొందరు పర్యాటక ప్రాంతాలకు వెళ్తారు. అలా వెళ్లిన క్రమంలో కొంత ప్రశాంతత లభిస్తుంది అన్నది వాస్తవం. ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయితే కుటుంబంతో గడపకూడదా? ఈ రాష్ట్ర మంత్రి అయితే వ్యక్తిగత పర్యటనలకు వెళ్ళకూడదా? అలానే అన్నట్టు ఉంది మీడియా ప్రవర్తన.

# అధికారం చేపట్టిన వెంటనే రైతుల భూ హక్కులను హరించే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశాం





## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..

**ఆత్మకూరు, జనవరి 5, ప్రజా జ్యోతి న్యూస్:**అధికారం చేపట్టిన వెంటనే రైతుల భూ హక్కులను హరించే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు."మీ భూమి ఉ మీ హక్కు" నినాదంతో సోమవారం ఆత్మకూరు రూరల్ మండలం నువ్వూరుపాడు గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రాజముద్ర, క్యూ.ఆర్ కోడ్‌తో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు చెల్లని నోట్లతో సమానమని, విలువ లేనివని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం జారీ చేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు రిజర్వ్ బ్యాంక్ జారీ చేసే కరెన్సీ నోట్ల వలె చట్టబద్ధ విలువ, భద్రత కలిగినవని తెలిపారు. ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన పాస్ పుస్తకాల్లోని క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూ యజమానికి సంబంధించిన పూర్తి వివరాలు వెంటనే కనిపిస్తాయని వివరించారు.రైతుల భూ హక్కులకు చట్టబద్ధ భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, 2026 డిసెంబర్ నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను పూర్తిగా ప్రక్షళన చేసి రైతన్నలకు అండగా నిలుస్తామని మంత్రి ఆనం పేర్కొన్నారు.ఈ సందర్భంగా నువ్వూరుపాడు గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడా నిర్వహించారు.ఎవరూ ఊహించని విధంగా సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశామని మంత్రి ఆనం తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ఆర్టీసీకి ప్రభుత్వం కోట్ల రూపాయలు చెల్లిస్తూ ఉచిత బస్సు, స్త్రీ నిధి పథకాలను అమలు చేస్తోందన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల మందికి భోజనం అందించామని, కోట్లాది రూపాయలతో పింఛన్లు క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.గ్యాస్ సంస్థలకు ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తూ ప్రజలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, త్వరలోనే మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి ట్రూఅప్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేసి, విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని తెలిపారు.మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేశామని, పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కూడా పూర్తయ్యిందని మంత్రి ఆనం చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయని, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని అన్నారు.ఆగస్టు నాటికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని, దగదర్తిలో ఈ డిసెంబర్ చివరి నాటికి విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రామరాజ్య స్థాపనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, తహసీల్దార్ పద్మజ,టీడీపీ సీనియర్ నాయకులు గిరి నాయుడు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

## :రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..





**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్, జనవరి 5, ప్రజా జ్యోతి :**రోడ్డు ప్రమాదాల నివారణే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని మంత్రి సూచించారు. మనకోసం, మన కుటుంబ సభ్యుల కోసం, మనతోటి వారి ప్రాణాల రక్షణ కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థిని, విద్యార్థులు చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించే అలవాటు చేసుకోవాలని మంత్రి ఆనం సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెరిగితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, రవాణా శాఖ అధికారి రాములు, పోలీసు శాఖ అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల మందుపాత్ర పేలి మైనర్‌కు గాయాలు



**చింతూరు (బీజాపూర్), జనవరి 05 (ప్రజాజ్యోతి)** :చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్‌చోలి గ్రామ సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాత్ర పేలింది.ఈ ఘటనలో రామ్ పోతాం (15) అనే మైనర్ బాలుడి ఎడమ కాలుకు గాయాలయ్యాయి.గాయపడిన బాలుడిని సమీపంలోని 222 సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం బీజాపూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటన అనంతరం ఆ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

# వృద్ధులు వికలాంగుల మధ్య గుర్రాల పుష్ప పుట్టినరోజు వేడుకలు



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి జనవరి 5:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరంలో గుర్రాల పుష్ప పుట్టినరోజు పురస్కరించుకొని పేద వృద్ధులకు బిరియాని ప్యాట్లు ఇవ్వడం జరిగింది అలాగే సిరిపల్లీ లో మన్న క్యాంప్లెస్ లెప్రసీ క్యాంపస్ లో కొమనపల్లి పాస్టర్ ఏ ఏసన్న సిస్టర్ సూసన్న ఆధ్వర్యంలో పుష్ప పుట్టినరోజు వేడుకలు వృద్ధుల మధ్యలో కేక్ కటింగ్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు వృద్ధులకు భోజన ప్యాట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వృద్ధులకు వికలాంగులకు బిర్యానీ ప్యాట్లు, దుప్పట్లు పేదలకు పుట్టినరోజు సందర్భంగా ఇవ్వడం చాలా సంతోషకరమని వారి కుటుంబాన్ని దేవుడు ఎల్లవేళలా కాపాడాలని పాస్టర్ ఏసన్న అన్నారు. ఈ కార్యక్రమంలో జనకల్యాన్ సంస్థ మేనేజర్ జి శ్రీనివాస్, అమలాపురం సామాజిక సేవకురాలు జల్లి సుజాత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సాధికార సెక్రటరీ మెండి కమల, గొల్లపల్లి గోపి, గుర్రాల అమల, రాజేష్, భవాని, రూపవాణి, మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.. ఎమ్మెల్యే వసంత..!!



**జి.కొండూరు:(జనవరి 05,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సోమవారం హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఆయన సోమవారం వెల్వడం గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...మైలవరం నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఆయన సోమవారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని,ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గ్రామాల్లోనే ఆరోగ్య మందిరముల నిర్మాణంతో ప్రజల సమగ్ర ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వీటిద్వారా ఉచిత మందులు, రోగనిర్ధారణ సేవలు, మాతా శిశు సంరక్షణ, మానసిక ఆరోగ్యం వంటి సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు వారి ఇంటి దగ్గర నాణ్యమైన సంరక్షణను అందుబాటులోకి తేవడమే దీని ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగేహెల్త్ సెంటర్ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో,ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. పేదల జీవన ప్రమాణాల పెంపునకు కూడా సంక్షమ పథకాల అమలు దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగుదేశం పార్టీ నాయకులు కోమటి సుధాకరరావు, స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సీతాపురంలో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ

## ధనుర్మాస మేలుకొలుపులతో పరవశిస్తున్న భక్తజనం



**ఎటపాక,జనవరి 05 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ,చింతూరు డివిజన్ పరిధిలోని ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.గ్రామంలోని రామాలయం కేంద్రంగా కొనసాగుతున్న ఈ మేలుకొలుపుల కార్యక్రమాలతో పల్లె అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సోమవారం ఉదయం జరిగిన మేలుకొలుపుల కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా సాగింది.గత నెల 16న ప్రారంభమైన ఈ ధనుర్మాస ఉత్సవాలు,ఈ నెల 13వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగనున్నాయి.సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామస్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తుతోంది. ప్రతిరోజూ వేకువజామున 5 గంటలకే రామాలయం వద్ద పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఈ మేలుకొలుపులు, ఉదయం 7 గంటల వరకు భజనలు, దైవనామ స్మరణలతో మార్మోగుతున్నాయి.రామాలయం నుండి భగవంతుని ప్రతిమలను పల్లకీలో ఉంచి గ్రామ వీధుల గుండా ఊరేగిస్తుండగా, గ్రామమంతా ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరుస్తోంది.ఈ శోభాయాత్రలో హిందూ బంధువులు,ముఖ్యంగా మహిళలు విశేష సంఖ్యలో పాల్గొంటున్నారు.ప్రతి ఇంటి ముందూ మహిళలు ముగ్గులు వేసి,దీపాలు వెలిగించి,దేవునికి భక్తిశ్రద్ధలతో హారతులు ఇస్తూ స్వాగతం పలుకుతున్నారు.cరామాలయం కేంద్రంగా జరుగుతున్న ఈ మేలుకొలుపులు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా,సనాతన ధర్మం, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నాయి.cఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధనుర్మాస పుణ్యఫలాన్ని పొందుతున్నారు. ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలిస్తున్న ఈ ఉత్సవాలు సీతాపురంలో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చాయి.

# అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి బాధ్యత



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 05 :** రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా శ్రీనివాసరెడ్డి నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ముర్తు జావలి పదోన్నతిపైరుద్రవరం రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్థానంలో ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ మత్తర్ భాష ఇన్చార్జి డిప్యూటీ డేంజర్ గా ఉంటున్నారు. ఫారెస్ట్ ఉన్నతాధికారులు నూతల సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డికి పదోన్నతి కల్పించి అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో శ్రీనివాసరెడ్డి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# తరణం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన --ఎస్ .ఐ .జి శోభ




**లక్కిరెడ్డిపల్లి, జనవరి 05 ప్రజా జ్యోతి :** మండలంలోని పోలీస్ స్టేషన్ నందున తరణం తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎస్ ఐ జి శోభ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జి శోభ మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షన నిలుస్తూ ప్రజల కోసం పోరాడుతున్న తరణం తెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ప్రజా సమస్యలు తీర్చడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షంచారు. అనంతరం తరణం తెలుగు దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి అన్నమయ్య జిల్లా నియోజకవర్గ పాఠకులకు ,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజి, వెంకటేష్ గురు స్వామి, వేణు, సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ పై యూరియా పంపిణీ




**కాట్రేనికోన ప్రజాజ్యోతి జనవరి5:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల వ్యవసాయాధికారి మరియు మండల తహసీల్దార్, సర్పంచ్ వారి ఆధ్వర్యంలో కాట్రేనికోన రైతు సేవకేంద్రం నందు రబీ సాగుకు ప్రణాళికగా యూరియా సబ్సిడీ పై రైతులకు పంపిణీ చేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వారు మాట్లాడుతూ కాట్రేనికొన మండలశీ లో

కాట్రేనికోన - 20 mts
చెయ్యేరు - 20 mts
పల్లంకుర్రు- 10 mts
కందికుప్ప - 10 mts

యూరియా రైతులకు అందుబాటులో ఉన్నాయి తెలియజేయడం జరిగింది .. .. అలాగే శ్రీ వెంకటేశ్వర సుబ్రమణ్య ట్రేడర్స్ నందుకాట్రేనికోన తహసీల్దార్ , కాట్రేనికోన మండలం అగ్రికల్చర్ ఏ ఓ తనిఖీ చేసి యూరియా ప్రభుత్వం వారు సూచించిన వీ=ా ధరలకే అమ్మాలని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాట్రేనికొన వాూా లు మనోజ్, దేవేంద్ర,సుధ మరియు రైతులు కంచర్ల రామకృష్ణ,విత్తనాల బుజ్జి, శీలం సూర్యనారాయణ మొదలగు రైతులు పాల్గొన్నడశీ జరిగింది..

## సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత..!!






**జి.కొండూరు:(జనవరి 05,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రహదారులను సోమవారం ప్రారంభించారు.ప్రవాసాంధ్రులు, విద్యాదాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి స్వగ్రామంపై మమకారంతో ఇందుకు నిధులను వెచ్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....వెల్వడం గ్రామాభివృద్ధికి హనిమిరెడ్డి చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ప్రవాసాంధ్రులు వారి స్వగ్రామాల్లో పి-4 కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టాలని, పేదరిక నిర్మూలనకు సంకల్పించాలని కోరారు. అనంతరం వెల్వడంలోని డాక్టర్ హనిమిరెడ్డి నివాసంలో గ్రామస్తులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు, లయన్ ఎస్.వి నివృతరావు, లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పాస్ బుక్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత....!!!



**జి.కొండూరు:(జనవరి 05,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సోమవారం రైతులకు పాస్ బుక్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...రాష్ట్రప్రభుత్వం అధికారిక చిహ్నమైన రాజముద్రతో భూమి యాజమాన్య హక్కులను ధ్రువీకరిస్తూ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు.మైలవరం మండలంలోని దాసుళ్లపాలెం గ్రామంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని,భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ బుక్ ల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం మన ప్రధాన లక్ష్యమన్నారు. రీ...సర్వే తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం అనేది ప్రథమ కర్తవ్యం కావాలన్నారు.అలాగే ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి చేస్తామని, రైతులకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అందుకు అనుగుణంగా జనవరి 2 నుంచి పంపిణీకి కావాల్సిన నూతన పుస్తకాలను రెవెన్యూ శాఖ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఇచ్చిన 21.86 లక్షల భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కొత్త పాటు క్యూఆర్ కోడ్ తో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.కొత్త పాస్ బుక్స్ ను బయోమెట్రిక్ విధానం ద్వారా అందజేస్తున్నారని, దీని ద్వారా ఈ కేవైసీ పూర్తి కాని వారికి సమస్య లేకుండా ఉంటుందన్నారు. పుస్తకాలు అందాయంటూ లబ్ధిదారులతో సంతకాలు తీసుకోవడంతో పాటు ఇది ఒక రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే నూతన పాస్ పుస్తకాలు పంపిణీ సమయంలో కూడా పట్టాదారుని వివరాలు తప్పుగా నమోదైతే వాటిపై తక్షణ చర్యలకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ల లాగిన్ ద్వారా లబ్ధిదారుల ఆధార్, ఇతర వివరాల్ని పరిశీలించి పుస్తకాల్లోని తప్పుల్ని అక్కడికక్కడే సరిదిద్దేలా ఏర్పాట్లు చేశామన్నారు. భూమి విస్తీర్ణం తప్పుగా నమోదైనా, చనిపోయిన వారి పేరుతో పాసు పుస్తకాల విడుదలైన వాటిని సరి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) గారు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి.. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్..!!



**జి.కొండూరు:(జనవరి 05,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, ఎల్.ఓ.సిలను లబ్దిదారులకు సోమవారం అందజేశారు.వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.అలాగే ముఖ్య మంత్రి చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....సీఎం సహాయనిధితో అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.అలాగే తాజాగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు1485 మందికి రూ.12.29 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసినట్లు వెల్లడించారు.యోజకవర్గంలో 79 మందికి రూ.87 లక్షల సీఎంఆర్‌ఎఫ్ మంజూరు అయినట్లు వెల్లడించారు.అలాగే వీటిలో 38 మందికి రూ.21.20 లక్షలు రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు కాగా, 41 మందికి రూ.65.80 లక్షలు ఎల్.ఓ.సీల రూపంలో మంజూరు అయినట్లు వివరించారు. మైలవరం మండల పరిధిలో 12 మందికి రూ.5.60 లక్షలు తాజాగా మంజూరు అయినట్లు స్పష్టం చేశారు. వీటిని సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు వినతిపత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, ఉపాధి కూలీలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 05 :** రుద్రవరం మండలం చిన్న కంబలూరుగ్రామంలో జరిగిన గ్రామసభలో వ్యవసాయ కార్మికులు, రైతులు కూలీల కు నష్టం కలిగించే విధంగా కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత భారత రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ, వీబీ -జి ఆర్ ఏ ఎం జి చట్టాన్ని రద్దు చేయాలని,2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు ఆధ్వర్యంలో గ్రామ ఉపాధి కూలీలు అంతా కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి అరవింద్ నాయక్ కి వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రామచంద్రుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తనకున్న సంఖ్యాబలాన్ని ఉపయోగించుకొని ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలను లెక్కచేయకుండా దేశంలోనే గ్రామీణ పేదలందరికీ నష్టం కలిగించే విధంగా వీబీ -జి ఆర్ ఏ ఎం జి చట్టాన్ని తెచ్చిందని, స్వాతంత్ర సమర యోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి తన రాజకీయ దురుద్దేశాన్ని చాటుకుందని, మీరు ఒకటే కాకుండా గతంలో ఉన్న చట్టంలోని అనేక అంశాలను సవరించిందని అన్నారు. ఫలితంగా పని కోరే ప్రతి గ్రామీణ కుటుంబానికి చట్టబద్ధమైన ఉపాధిని నిరాకరిస్తుందన్నారు. పనిని బట్టి నిధులు కాకుండా నిధులను బట్టి పనిని సవరణ చేశారని, దీనిలో పని డిమాండ్ అనే అంశం లేకుండా పోయిందన్నారు. అంతేకాకుండా కేంద్రం రాష్ట్రాలకు కేటాయించే నిధులను స్వేచ్ఛగా వినియోగించే నిర్ణయించే అధికారం రాష్ట్రాలకు పోతుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజుల పాటు పనిని నిలిపి వేయాలని వంకతో కూలీలందరికీ ఉపాధి లేకుండా పని దినాలను తగ్గించే చర్య చేయబడుతుందన్నారు. గతంలో 90 శాతం నిధులు కేటాయించే కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుతం తన వాటా తగ్గించుకొని కేవలం 60 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తామని చెప్పి బలవంతంగా రాష్ట్రాల మీద భారం మోపుతున్నది. ఇప్పటికే నిధుల లేమితో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధుల్ని కేటాయించలేక క్రమంగా రాష్ట్రం కేంద్రం కలసి కూలీలకు ఉపాధి లేకుండా చేసేందుకే పన్నాగం పన్నుతున్నాయన్నారు. అందువల్ల మా విన్నపాన్ని గ్రామసభలో పాల్గొన్న అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళ్లాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మళ్లీ పునరుద్ధించాలని, కూలీలకు నష్టదాయకమైన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, పని దినాల సంఖ్యను 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రోజుకు 700 రూపాయల కంటే తక్కువ కాకుండా చూడాలని, వారానికి ఒక్కసారి వేతనాలు చెల్లించాలని, ఉపాధి పనుల పర్యవేక్షణ మరియు ప్రణాళికల కోసం గ్రామ సభలకు పూర్తి అధికారం ఇవ్వాలని, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలతో ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి వ్యవసాయ సంక్షభం, గ్రామీణ పేదల అప్పుల భారం, వలసల నివారణ, రైతుల ఆత్మహత్యల నివారణ చేసే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేటి లు, పి రామకృష్ణారెడ్డి, కంబన్న కూలీలు పాల్గొన్నారు.

# గ్రామాలను చెత్త రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

### పురుషోత్తపట్నం గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీటీసీ

### 125 రోజులకు పెరిగిన ఉపాధి హామీ పని దినాలు

### శ్రీరామ్ నగర్ కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేత



**ఎటపాక,జనవరి 05 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిదిలోని పురుషోత్తపట్నం గ్రామంలో సర్పంచ్ బుద్ధ ఆదినారా యణ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా ఎంపీటీసీ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, ః స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీలు-2026ః లో భాగ ంగా గ్రామాల్లో ప్రత్యేక పారి శుద్ధ్య కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీలను చెత్త కుప్పలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టిందని వివరించారు. ప్రజలందరూ భాగస్వాములై గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.ఉపాధి హామీ పథకంలో మార్పులు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ః వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ః గా మార్చినట్లు ఆయన తెలిపారు. గతంలో ఉన్న 100 పని దినాలను ప్రస్తుతం 125 రోజులకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. పురుషోత్తపట్నంలో ప్రస్తుతం 120 జాబ్ కార్డులు ఉన్నాయని, కొత్తగా కార్డులు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే తక్షణ మే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ సభలో భాగ ంగా శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న పలు సమస్యలను స్థాని కుడు పంతాడి అంజి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువ చ్చారు.ఈ మేరకు కాలనీ సమస్యల పరిష్కారం కోరుతూ విన తి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి సుబ్బయ్య,గార్లపాటి శ్రీనివాస్, వికసిత్ భారత్ మిషన్ అధికారి, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలపై గత ప్రభుత్వం ప్రజలకు ఎంతో మోసం చేసింది

### మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచి 32 వేల కోట్ల భారాన్ని మోపారు

### ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించే విధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుతీసుకున్న గొప్ప నిర్ణయం

### గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి జనవరి 05 ప్రజా జ్యోతి :** ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్న ఏకైకముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు సోమవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల లో జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నదని ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం విద్యుత్ ని అలాంటి రంగాన్ని జగన్మోహన్ రెడ్డి మూర?పు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారని తెలిపారు 2019లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారం నుండి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్తు రాష్ట్రంగా నిలిపారని జగన్మోహన్ రెడ్డి తన ప్రమాణ స్వీకారం రోజున విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గిచేస్తానని ప్రగల్బాలు పలికి అధికారంలో తన ఐదేళ్లలో 9సార్లు విద్యుత్ చార్జీలను పెంచి 32 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపారని తెలిపారు విద్యుత్తు కోతల వల్ల చదువుకునే విద్యార్థులు చిన్నపిల్లల తల్లిదండ్రులు ఎన్నో అవస్థలకు గురి అయ్యారని చెప్పారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించే విధంగా నిర్ణయాలు తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని తెలిపారు రాష్ట్ర ప్రజలందరూ ట్రూ యాప్ విద్యుత్ చార్జీల ను ప్రభుత్వమే భరిస్తున్నందుకు రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగార్జున రెడ్డి రోఫా తదితరులు పాల్గొన్నారు.

## వెనెజువెలా దేశంపై అమెరికా దురాక్రమణ దాడిని వ్యతిరేకిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిరసన




**గుంతకల్లు జనవరి 5 (ప్రజా జ్యోతి):** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం గుంతకల్లు పట్టణం లోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో అమెరికా దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడు తూ లాటిన్ అమెరికాలోని వెనెజువెలా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురో ఆయన భార్యను ఈ నెల మూడో తారీకున అమెరికా మిలిటరీ సైన్యం వారి బంగ్లాను చుట్టు ముట్టి వారిని బందీలుగా చేసుకొని అమెరికా దేశానికి తీసుకువెళ్లి విచారణ జరుపుతామని ప్రకటించడాని వెనె జువెలా దేశ సార్వభౌమత్యశీ పైన జరిగిన దాడిగానే చూస్తూ ఈ దుర్మార్గమైన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నామని,వెనెజువెలా దేశం నుండి అమెరికాకు మాదకద్రవ్యాలు అక్రమ రవా ణా అవుతున్నాయని అందు కు ఆ దేశ అధ్యక్షన్ని బాధ్యు లు చేసి శిక్షస్తామని ప్రకటించ డం జరుగుతున్నది.అయితే వెనెజువెలా దేశంలో ఉన్న చమురు బావులు, వజ్రాలు, బంగారు నిక్షపాలను స్వాధీనం చేసుకోవడం కోసమే ఆ దేశం మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడి చేయించ డం జరిగినది. ఐక్యరాజ్యసమి తి నిర్ణయాలను అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు వ్యతిరేకం గా అమెరికా నడుచుకుంటూ ప్రపంచ దేశాల మీద తన ఆధి పత్యాన్ని నిలుపుకోవాలని ప్రయత్నిస్తుండ డంతో ఇప్పటి కే ఇజ్రాయిల్ కు సపోర్ట్ చేసి పాలస్తీనా పైన యుద్ధం చేసి ఆ దేశాన్ని నేలమట్టం చేసి వేలాది మందిని హత్యలు చేస్తూ లక్ష లాది మంది ప్రజలను నిరాశ్యు లను చేయడం జరిగినది. ఉక్రెయిన్ ను రష్యా దేశం మీదకి రెచ్చగొట్టి రెండు దేశాల మధ్య యుద్ధాన్ని చేయించడం జరిగినది. ఇవే కాకుండా ఇరాన్ ఇరాక్ ఆఫ్ఘనిస్తాన్ అనేక దేశాల విషయాల్లో కలగజేసు కుంటూ తన ఆధిపత్యాన్ని కొనసాగించడానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రయత్నించడం జరుగుతున్నది. అమెరికా యుద్ధోన్మాదం చర్యల మీద ప్రపంచవ్యాప్తం గా తీవ్ర నిరసన వ్యక్తం కావడం జరుగుతున్నది.వెంటనే వెనెజు వెలా దేశ అధ్యక్షుడు మధురో ను వారి భార్యను విడుదల చేయాలి, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెంటనే రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటి సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, షేక్ష వలి, నారాయణ, భాష, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

## కొత్త చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు అవసరం

## అఖిల భారత రైతు కూలీ సంఘం



**చింతూరు,జనవరి 05 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసి రద్దు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యదర్శి కుంజ దులయ్య ఆరోపించారు.ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.గ్రామీణ పేదలు,వ్యవసాయ కూలీలకు వారి గ్రామాల్లోనే ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు.అయితే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ,పని దినాలను పరిమితం చేస్తూ నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా కోట్లాది జాబ్ కార్డులు ఉన్నప్పటికీ,అందరికీ పని కల్పించడంలో కేంద్రం విఫలమైందన్నారు.ఆధార్ ఆధారిత చెల్లింపుల పేరుతో కోట్లాది జాబ్ కార్డులు రద్దు చేయడంతో పేదల జీవనోపాధి దెబ్బతిందని తెలిపారు.అలాగే పని దినాలు,కూలీ రేట్లు తగ్గించడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని పనికిరాని స్థితికి తీసుకువెళుతున్నారని ఆరోపిం చారు.ఇదే క్రమంలో 2025లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం ద్వారా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.ఈ చట్టం పేద ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.కేంద్రం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని,ప్రతి అర్హుడికి జాబ్ కార్డు ఇచ్చి ఏడాది పొడవునా పని కల్పించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కార్మికులకు రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలని,ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని కోరారు.ఉపాధి హామీ పథకాన్ని కాపాడేందుకు గ్రామీణ పేదలు,కూలీలు సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐకేఎంఎస్ పిలుపునిచ్చింది.

# త్రివర్ణ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

## అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**డోన్ ప్రజా జ్యోతి:** పట్టణంలోని 17వ వార్డు త్రివర్ణ కాలనీలో రూ.41 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ కాలువల నిర్మాణ పనులకు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డోన్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.త్రివర్ణ కాలనీలో సీసీ రోడ్డు, సీసీ కాలువల నిర్మాణంతో స్థానిక ప్రజలు ఎన్నాళ్లుగా ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు శాశ్వతంగా తొలగిపోతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు తగ్గి, పరిశుభ్రమైన పరిసరాలు ఏర్పడతాయని తెలిపారు.అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ఎక్కడా రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను భవిష్యత్తులో కూడా చేపడతామని భరోసా ఇచ్చారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగ్గవరంలో గ్రామసభ నిర్వహణ 'స్వచ్ఛ సంక్రాంతి'..'వికసిత భారత్ణ లక్ష్యలపై చర్చ



**కూనవరం,జనవరి 05 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల పరిధిలోని జగ్గవరం గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామ సర్పంచ్ కారం పార్వతి అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు.ఈ గ్రామసభలో మొత్తం 15 అంశాలపై చర్చ జరిగింది. గ్రామాభివృద్ధి,పారిశుధ్యం మరియు ఉపాధి కల్పన వంటి ముఖ్య అంశాలపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించారు.రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామమంతా శుభ్రంగా ఉంచుకోవాలని,ఃస్వచ్ఛ సంక్రాంతిఃలో భాగంగా ప్రతి ఇల్లు, వీధి పరిశుభ్రంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు.ఃవికసిత భారత్ హామీ ఉపాధి జీవనోపాధి పథకంఃచట్టం గురించి,దాని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో లభించే ఉపాధి అవకాశాల గురించి ప్రజలకు వివరించారు.ఈ చట్టపరమైన అంశాలను సచివాలయ సిబ్బంది వివరించారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయంలో ఓటర్ల అభిప్రాయాలను సేకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించారు.ఈ గ్రామ సభలో స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు,గ్రామ సచివాలయ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.ప్రజలందరూ సమష్టిగా కృషి చేసి జగ్గవరాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

# సామాజిక సేవా కార్యకర్త జయన్న జన్మదిన వేడుకలు



**గుంతకల్లు జనవరి 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ , సేవా రత్న అవార్డు గ్రహీత టి.జయన్న జన్మదిన వేడుకలు ఇన్స్టిట్యూట్ విద్యార్థులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, పాత్రికేయ సోదరుల సమక్షం లో ఘనంగా నిర్వహించారు. ఎంతోమంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ వాళ్ళ ను స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూ తనవంతు సహకారం గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రేయోభిలాషులు తెలిపారు. అనంతరం అందరికీ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జయన్న కుటుంబ సభ్యులు మిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి : సీపీయం

## మా ఇండ్లకు రక్షణ కల్పించండి



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలోని వైయస్సార్ నగర్ కాలనీలో రోజువారి కూలీ పనులు చేసుకుంటూ ఎస్సీ,ఎస్టీ,బీసీ పేద ప్రజలు నివసిస్తున్నారు, వారు లేని సమయంలో ఇళ్లలో దొంగతనాలు,ఆకతాయిలా కార్యకలాపాలు అధికమవడంతో ఈ కాలనీలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తక్షణమే పేద ప్రజలకు భరోసా కల్పించే విధంగా కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఎస్. ఎ. చిన్న రహిమాన్,షమీం బేగం,నక్కి హరి కోరారు. సోమవారం పట్టణంలోని వైయస్సార్ నగర్ లో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి కాలనీవాసులతో కలిసి సిపిఎం నాయకులు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ నగర్ కాలనీలో రోజువారి పనులు చేసుకుని పేద ప్రజలు జీవిస్తున్నారని ఈ కాలనీలోని పేద ప్రజలు పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు పోయి పనులు చేసి బతుకుతున్నారు. ఇదే అదునుగా చేసుకున్న దొంగలు పేద ప్రజలు లేని సమయంలో ఇండ్లలోకి తరబడి ఇళ్లను దోపిడీకి పాల్పడుతున్నారు. అంతే కాక ఈ కాలనీలో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలు నడుపుతూ మరోపక్క నాటుసారా గంజాయి మట్కా లాంటి కార్యకలాపాలు నిర్వహిస్తూ కొంతమంది యువకులకు ఈ మత్తు పదార్థాలను అలవాటు చేసి ఆకతాయిలుగా తయారు చేసి తెల్లవారుజామున రాత్రి సమయాలలో కాలనీలోని మహిళలు పిల్లలు వృద్ధులు ఈ అసాంఘిక కార్యక్రమాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతూ భయం గుప్పెట్లో బతుకుతున్నారు .ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను మాదకద్రవ్యాల అలవాటుతో ఆగతాయలుగా తయారైన వారి నుంచి దొంగల బెడద నుంచి కాలనీలోని ప్రజలకు రక్షణ కల్పించడానికి తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే చొరవ చూపాలని సిపిఎం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మదన గోపాల్, కాలనీవాసులు కళావతి వీరమ్మ,వెంకటేష్, అంజి,రమేష్, హసీనా, బేబీ,సుధాకర్, మాసంబి,లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో కోట్లకు ఘనంగా సన్మానం



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో దైవ సేవకుల గౌరవ వేతనం విషయంలో సహకరించిన ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి డోన్ మండల పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. దైవ సేవకుల సంక్షమానికి ఎమ్మెల్యే అందిస్తున్న నిరంతర సహకారాన్ని వారు కొనియాడారు.అదేవిధంగా, గతంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మంజూరు చేసిన విషయం మన అందరికీ తెలిసిందే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రైస్తవ సమాజ అభివృద్ధికి సుజాతమ్మ చేసిన సేవలను పాస్టర్లు ప్రత్యేకంగా ప్రశంసించారు.అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, దైవ సేవకుల గౌరవ వేతనం అంశంలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. పాస్టర్ల సంక్షమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, భవిష్యత్తులో కూడా తమ పూర్తి సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు మాత పెద్దలు కమిటీ మెంబర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ మండల సంఘ ప్రతినిధులు.



**అనంతగిరి మండలం. జనవరి 5. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శంకర్రావు ను సోమవారం నాడు అనంతగిరి మండల హ్యూమన్ రైట్స్ సంఘం ప్రతినిధులు. సంఘం అధ్యక్షుడు వంతల రాజ్ కుమార్. ఉపాధ్యక్షుడు సోమెలసోమేశ్. సెక్రటరీ చిట్టం రమేష్. జాయింట్ స్రైటరీ పాంగి అప్పలస్వామి. ట్రెజరర్ కోర్ర రాజు. మెంబర్సచిట్టెంసురేష్. చిట్టం కామేష్. గొల్లూరి మోహన్ దాస్ మండల విలేకరుల సంగంసీనియర్ ప్రతినిధి శంకర్రావులు పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగాకలిశారు


# క్రీడా పోటీలలో 16 మెడల్స్ సాధించిన ఎస్కై పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**గుంతకల్లు జనవరి 5 (ప్రజా జ్యోతి):** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో అంతర్ కళాశాలల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 - 26 పోటీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) అనంతపురం నందు నిర్వహించారని ఈ పోటీలలో గుంతకల్లు ఎస్._. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు క్రీడా పోటీలలో 16 మెడల్స్ సాధించారని ఎస్కేపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య తెలిపారు.ఈ పోటీలలో 800 మీటర్ల పురుషుల విభాగంలో హెచ్. మల్లికార్జున సెకండ్ బి ఎ ప్రథమ స్థానం సాధించాడు. 5 కిలోమీటర్ల విభాగంలో బి. శిరీష సెకండ్ బిఎస్సి తృతీయ స్థానం సాధించింది. 10 కిలోమీటర్ల ఉమెన్ విభాగంలో ఎన్. ప్రమీల సెకండ్ బిఎస్సి ద్వితీయ స్థానం సాధించింది. జి. స్వప్న తృతీయ స్థానం సాధించింది. 1500 మీటర్ల ఉమెన్ విభాగంలో ఆర్. దీపిక ఫస్ట్ బీఎస్సీ ద్వితీయ స్థానం సాధించింది. హై జంప్ ఉమెన్ విభాగంలో జి స్వప్న తృతీయ స్థానం సాధించింది.400 మీటర్ల ఉమెన్ విభాగంలో ఎం. అనురాధ సెకండ్ బిఎస్సి, పురుషుల విభాగంలో పి. సురేష్ ఫస్ట్ బీకాం తృతీయ స్థానం సాధించారు. 4ఐ400 మీటర్ల రిలే విభాగంలో హెచ్. మల్లికార్జున, ఎం. విష్ణు, డి. బన్నీ, పి సురేష్ మరియు ఉమెన్ విభాగంలో ఎన్. ప్రమీల, షేక్ హర్షద్ భాను, జి. స్వప్న, ఆర్. దీపిక తృతీయ స్థానం సాధించారు. మొత్తంగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాల య పరిధిలోని అంతర్ కళాశా లల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025- 26 పోటీలలో ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగో స్థానం సాధించింది. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులం దరూ ఆన్లైన్ గేమ్స్ తగ్గించి గ్రౌండ్లో వ్యాయామం మరియు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రీడల లో పాల్గొని మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. మన కళాశాల విద్యార్థులు ఇదేవిధంగా ముందు ముందు అనేక విజ యాలు సాధించాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవి శంకర్ శర్మ, ఫిజికల్ డైరెక్టర్ జి. సురేష్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్. సి. బాలకృష్ణ స్పోర్ట్స్ కమిటీ మెంబర్స్ ఎం. నారాయణ ఎస్. దేవి చైతన్య, మద్రి స్వామి మరియు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థు లు పాల్గొని మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

# భూ రీసర్వేకు సహకరించండి

## - తహసీల్దారు



**చాగలమర్రి , జనవరి 5( ప్రజా జ్యోతి ) :** మండలంలో చేపట్టిన 4వ విడత భూ రీసర్వే కార్యక్రమాన్ని ఆయా గ్రామాల రైతులు సహకరించాలని తహసీల్దార్ విజయ్కుమార్ కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మండలం లోని మద్దూరు,గొడెగనూరు,పెద్దబోధనం గ్రామాలలో 4వ విడత భూ రీసర్వే ఈ నెల 2నుంచి చేపట్టామన్నారు. సర్వే చేస్తున్న సమయంలో సంబంధిత రైతులు తమ తమ దస్తావేజు లు,హద్దులను చూపే విధంగా సహకరించాలన్నారు.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ చార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## రాష్ట్ర కార్మిక సంక్షమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ గారు



**గుత్తి జనవరి 5 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గల రాష్ట్ర కార్మిక సంక్షమ శాఖ బోర్డ్ చైర్మన్ వెంకటసుడు యాదవ్ తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకుంటున్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ పాలనలో ప్రజా అనేక కష్టాలు ఎదుర్కొన్నారు .. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ , ఆర్థిక ఒత్తిడి గందరగోళం సృష్టించారు.విద్యుత్ అనేది ప్రభుత్వనికి రాజకీయ అస్త్రం కాదు ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర?పు నిర్ణయాలతో అప్పులు పలు చేశారు.జగన రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏకంగా 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్లు భారం ప్రజల పై మోపాడు.కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నిప్పుకున్నారు తప్ప ప్రజల కడుపు కొట్టారు .2019-2024 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్లు ట్రూఅప్ చార్జీలు వసూలు చేసేందుకు ూ్రా=జ కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది.కానీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ భారాన్ని ప్రభుత్వంమే భరిస్తుంది అని చెప్పడం ఒక చరిత్రాత్మక నిర్ణయం.అంతేకాకుండా ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీలు యూనిట్ కు 13 పైసలు తగ్గించిన కూటమి ప్రభుత్వం.జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ 3.50 రూపాయలు వాసులు చేస్తే ..కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత యూనిట్ 1.50 రూపా యలుకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు జగన్ రెడ్డి పాలనలో 5.19 రూపాయలు విద్యుత్ కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 4.70లకు కొనుగోలు చేస్తుంది సోలార్ పవర్ ను ప్రోత్సహించేదూకు ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు, బీసీ వర్గాలకు కేంద్రం ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో 20 వేల రూపాయలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుంది అని తెలియచేయడం జరిగింది.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్నలను పొందుతూ ఎన్నికలో సమయంలో చెప్పిన హామీలన్నీ అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రన్నీ అభివృధి దిశగా వెళ్తుంది.

# తాళ్లపూడి జనసేన మండల అధ్యక్షుడు గంటా శివరామకృష్ణ (కృష్ణ)అరెస్ట్

నిరుద్యోగులు, రైతులను మోసం చేసిన మాజీ ఉపసర్పంచ్ అరెస్ట్



నిందితుడు ఘంటా శివరామకృష్ణతో డీఎస్పీ కంచి శ్రీనివాసరావు, సీఐ చింతా రాంబాబు





**తాళ్లపూడి, జనవరి5, ప్రజాజ్యోతి న్యూస్ :** నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు వ్యవహారంలో తాళ్లపూడి జనసేన మండల అధ్యక్షుడు గంటా శివరామకృష్ణను అలియాస్ కృష్ణ నుసోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే కొవ్వూరు పట్టణానికి చెందిన పోతూనీడి అమరావతి తండ్రి పోతూనీడి వెంకటరావు 10 సంవత్సరాల క్రితం ఆమె తండ్రి, ముద్దాయి అయిన గంటా కృష్ణ కి భూమి కోసం కొంత డబ్బు ఇచ్చారని, తర్వాత, ముద్దాయి గంటా శివరామకృష్ణ (కృష్ణ) నకిలీ భూమిపత్రాలు మరియు నకిలీ పాస్ బుక్ లు ఇచ్చినట్టు, అవి నకిలీ పత్రాలు అని తెలిసి వారు గంటా కృష్ణ ను ఆ భూమిపత్రాల గురించి అడిగగా, నిందితుడు గంటా కృష్ణ ఆ పత్రాలను డిజిటలైజ్ చేయించి అసలు పత్రాలు ఇస్తాననినమ్మించి, అలాగే ఆ భూమికి కంచె కూడా వేయిస్తానని వాగ్దానం చేశాడని, ఆ పనుల కోసం కొంత ఖర్చు అవుతుందని చెప్పి, పిర్యాది వద్ద నుండి విడతల వారీగా రూ. 14,00,000/- సొమ్మును వసూలు చేశాడని కానీ అతను భూమి ఇవ్వలేదని, భూమి గురించి అడిగినప్పుడల్లా వాయిదా వేస్తూ వచ్చాడని. తర్వాత భూమికి బదులుగా డబ్బు ఇవ్వమనిఅడిగగా, నిందితుడు డబ్బు ఇస్తానని చెప్పి తన ఇంటికి రమ్మని చెప్పగా ది 30.12.2025 తేదీన ఉదయం సుమారు 9:00 గంటలకు ఆమె డబ్బు కోసం నిందితుల ఇంటికి వెళ్లి డబ్బు గురించి అడిగగా, డబ్బు గానీ, భూమి గానీ ఇవ్వను ఏమీ చేసుకుంటావో చేసుకో అని అసభ్య పదజాలంతో దూషించి, కర్రతోమరియు చేతులతో కొట్టి, చంపేస్తామని బెదిరించారు. అనంతరం ఫిర్యాదు చేయడానికి అమరావతి తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కు వచ్చి పై ముద్దాయిల పైన అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. ఫిర్యాది దారురాలి ఫిర్యాదు ఆధారం గాతాళ్లపూడి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్ స్పెక్టర్ టి. రామకృష్ణ కేసు నమోదు చేసి విచారణ అనంతరం గంటా కృష్ణ పై ఇప్పటకి 18 క్రిమినల్ కేసులు నమోదు అయినాయని అందులో కొన్ని కేసులు ఇంకా విచారణ దశలో ఉన్నాయి, పాత కేసుల్లో కూడా ముద్దాయి అయినందున ఇతను అలవాటుగా నేరాలు చేస్తున్నందున , అలాగే ఇతను పై కేసులు కూడా కోర్టు నందు పెండింగ్ లో ఉన్న కారణంగా కృష్ణ పై 01.11.2024 తేదీన సస్పెక్ట్ షీట్ కూడా ఓపెన్ చేయడం జరిగిందిని 05.01.2026 తేదీన ఉదయం 9 గంటల సమయం లో ముద్దయి అయిన గంటా శివరామకృష్ణ (కృష్ణ) తండ్రి లేటు రంగారావు, తాడిపూడి గ్రామం, తాళ్ళపూడి మండలం, తూర్పు గోదావరి జిల్లా, అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకొని కొవ్వూరు కోర్టు నందు పరిచామని ఎస్పై తెలిపారు. ఈ కేసులో కొవ్వూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి జి. దేవ కుమార్ మరియు కొవ్వూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయబాబు పర్యవేక్షణలో మరియు తాళ్ళపూడి సిబ్బంది ఆధ్వర్యంలో తాళ్ళపూడి సబ్ ఇన్స్పెక్టర్ టి. రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

**గంటా కృష్ణ నేర చరిత్ర :**

**1.ఉద్యోగాలు, రుణాలు ఇప్పిస్తానని పలువురికి టోకరా :**గంటాకృష్ణ.. 2012కి ముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని, రైతులకు ఉపాధి పథకాల ద్వారా రాయితీ రుణాలు. ఇప్పిస్తానని నమ్మించి రూ.20లక్షల వరకు డబ్బులు వసూలు చేశాడు. వేరే వ్యక్తులతో చేతులు కలిపి హైదరాబాద్, విశాఖ ల్లో హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి రూ. లక్షల్లో వసూళ్లకు పాల్పడ్డాడు. తన రాజకీయ పరిచయాలతో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ చేయించి తాను ఏ పనినైనా చేయించగలనని అందరినీ నమ్మించేవాడు. ఈ తరహాలో ఇతడు చేసిన మోసాలకు ఉభయగోదావరి జిల్లాలతో పాటు వైజాగ్ ల్లోను కేసులు నమోదయ్యాయి. సమిశ్రగూడెం, జంగారెడ్డిగూడెం, ఏలూరు,తాళ్లపూడి, విశాఖపట్నం పోలీస్ స్టేషన్లలో 2012 లో ఇతడిపై చాలా చీటింగ్ కేసులు నమోదయ్యాయి. అప్పట్లో ఇతడ్ని సమిశ్రగూడెం పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ కూడా విధించింది

**2.లెక్కలేనన్ని భూకుంభకోణాలు:** గంటాకృష్ణ.. గతం నుంచి భూముల అమ్మకాల పేరిట లెక్కలేనన్ని మోసాలకు పాల్పడ్డాడు. గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలం భీమోలు గ్రామంలో భూకుంభకోణానికి పాల్పడ్డాడు. తక్కువ ధరకు పొలాలు ఇప్పిస్తానని చెప్పి మహిళలు మరియు పలువురిని టార్గెట్ చేసి పెద్దమొత్తంలో డబ్బులు దండుకున్నాడు. ఎకరం రూ.2- రూ.4లక్షల మధ్య అతితక్కువ ధరకు వ్యవసాయ భూములు కొనవచ్చని చెప్పి 40మందిని వరకు మోసం చేశాడు. నకిలీ పట్టాదారుపుస్తకాలు, నకిలీ రెవెన్యూ స్టాంపులు సృష్టించి బాధితులకు పొలాలు రిజిస్ట్రేషన్లు చేసినట్టు చూపి వారినుంచి రూ. లక్షల్లో డబ్బులు కాజేశాడు. కొన్నాళ్లకు లబ్ధిదారులు తమ అవసరం నిమిత్తం బ్యాంకు లోనుకు వెళ్లగా ఆ భూములు వీరివి కావని తేలింది. అవన్నీ డీ-ఫారం పట్టా భూములుగా తేలింది. నకిలీ పాసుపుస్తకాలు సృష్టించి తమకు లేని భూములు అమ్మారని గ్రహించి బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసులు నమోదు చేయగా కొన్ని సెటిల్మెంట్ల ద్వారా పరిష్కారం కాగా కొన్ని కోర్టు పరిధిలో ఉన్నాయి.

**3.గంజాయి రవాణాలో సిద్ధహస్తుడు:** గంటా కృష్ణ.. చాలాతెలివిగా గంజాయి రవాణాకు కూడా పాల్పడుతున్నాడు. దీనికి సంబంధించి ప్రత్యక్షంగా తనకు ఏ హానీ జరగకుండా, తనపై ఏ మచ్చ పడకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. తాళ్లపూడి మండలం తాడిపూడికి చెందిన లారీ డ్రైవర్లు అయిన దళిత యువకులకు ఉపాధి కల్పిస్తున్నట్టుగా వారితో ఓ లారీ ట్యాంకర్ కొనిపించాడు. ఓ కెమికల్ ట్రాన్స్పోర్టు నిమిత్తం వాళ్లను తరచూ హైదరాబాద్ పంపేవాడు. 2023 నవంబరు నెలలో ఖాళీ ట్యాంకర్తో వాళ్లు హైదరాబాద్ వెళ్లగా అందులో గంజాయితో పోలీసులకు పట్టుబడ్డారు. దాంట్లో గంజాయి ఉన్న విషయం ఆ డ్రైవర్లకు తెలియకుండా జాగ్రత్తపడ్డాడు. పోలీసులు వాళ్లని అరెస్టు చేయగా రెండు నెలల తర్వాత ఇక్కడి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వారు ఆందోళన చెంది గంటా కృష్ణను సంప్రదించగా తాను లాయర్ ని పెట్టి విడిపిస్తానని చెప్పి ఎక్కడైనా బయటికి చెప్తే ఉరి వేసుకుని చనిపోతానని కుటుంబ సభ్యులను బెదిరించి ఆ కేసు నుంచి తప్పించుకున్నాడు ఇలా కృష్ణపై పలు జిల్లాలలో అనేక కేసులు నమోదైనప్పటికీ మార్పు లేకుండా ఇప్పటికీ తన రాజకీయ పలుకుబడిన ఉపయోగించుకుని అవినీతి దందాను కొనసాగిస్తున్నాడు.

## అభిషేక కార్యక్రమంలో కోట్ల దంపతులు



**డోన్ ప్రజా జ్యోతి :** కోట్ల కుటుంబం ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా, శాంతి ఉసమృద్ధులతో ఉండాలని ఆకాంక్షస్తూ డోన్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శివుని అభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు.ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమేశ్వరుని ఆశీస్సులు పొందారు. శివుని అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి నియోజకవర్గ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం చేశారు.ఈ సందర్భంగా గౌరవనీయులు డోన్ శాసనస భ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, శాంతి, ఐక్యత కోసం ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. భక్తి, సంప్రదా యం, సేవా భావం కలిసినప్పుడు సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కోట్ల కుటుంబం ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

## ఎద్దులదొడ్డి ,పెండేకల్ గ్రామాలలో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలను నిర్వహించిన ఎంపీడీవో కే, విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవో పి, శ్రీహరి



**తుగ్గలి జనవరి 5 (ప్రజా జ్యోతి) :** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా ఎద్దులదొడ్డి ,పెండేకల్ గ్రామాలలో జరిగిన గ్రామసభలను ఎంపీడీవో కే విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో పి శ్రీహరి పర్యవేక్షంచారు. పై రెండు గ్రామాలలో గ్రామసభలలో పాల్గొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని, సంక్రాంతికి పట్టణాల నుండి ఇతర జిల్లాల నుండి గ్రామాలకు వచ్చు ప్రజలకు గ్రామం అత్యంత పరిశుభ్రంగా ఉన్నది అని స్ఫురణకు వచ్చేలా చెత్తదిబ్బలు తొలగించాలని, కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని రోడ్లు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. అదేవిధంగా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్ - గ్రామీణ్ కార్యక్రమంలో వచ్చే సంవత్సరం నుంచి 125 రోజులకు ఉపాధి పని దినాలు పెరిగాయని, ఇందులో ప్రజలందరికీ అవసరమైన కమ్యూనిటీ అసెంట్స్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు , ఎంపీటిసిలు ఆయా గ్రామాల పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎటపాకలో ఆట మండల మహాసభ నూతన కమిటీ ఎన్నిక



**ఎటపాక,జనవరి 05 (ప్రజాజ్యోతి):** ఎటపాక స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివాసి టీచర్ అసోసియేషన్ (ఃఆటః) మండల మహాసభ సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు సంఘం రాష్ట్ర సహాయ అధ్యక్షులు కణితి శేఖర్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు కలిసి సంఘం జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో సభ్యులు ఆదివాసీ ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ అధ్యక్షులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఆదివాసీలకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్టీ రిజర్వేషన్లలో అడాకాసి విధానాన్ని రద్దు చేయాలని కోరారు.నూతన కమిటీ ఎన్నిక జిల్లా నాయకుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా కాక రాజు,ప్రధాన కార్యదర్శిగా అపక నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితో పాటు కార్యవర్గంలోని ఇతర సభ్యులను కూడా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ-2 సరియం రాజులు,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి రామలక్ష్మ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కణితి రామకృష్ణ,రాష్ట్ర నాయకులు పూరి కిరణ్,జిల్లా నాయకులు కట్టం వీరయ్య,ప్రవీణ్, ప్రసాద్, నాగేశ్వ రరావు,శ్రీశైలం ఃఆటః సభ్యులు మరియు ఆదివాసీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ మహిళా టీచర్ పై దాడిని ఖండిస్తూ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నిరసన ర్యాలీ




**గుంతకల్లు జనవరి 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని కాంతి కిరణ్ ప్రైవేట్ స్కూల్లో శనివారం మహిళా టీచర్ పై జరిగినటు వంటి దాడిని ఖండిస్తూ సోమవారం గుంతకల్లు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గుంతకల్లు పట్టణంలోని అన్ని ప్రైవేట్ స్కూళ్లు, ప్రవేట్ కాలేజీలను బంద్ నిర్వహించి మహిళా టీచర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని గాంధీ చౌక్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రవి, గుంతకల్లు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ పవన్ కుమార్ గౌడ్, కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, జిల్లా నాయకులు సంజీవరెడ్డి, సింగంశెట్టి విశ్వనాథ్, మారుతి ప్రసాద్, మంజుల వెంకటేష్, పెద్దవడు గూరు ఇక్బాల్, నాగ పీరయ్య, గుత్తి కరస్పాండెంట్ అధ్యక్షులు రంగారావు,కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం,ఉరవకొండ తాడిపత్రి,గుత్తి,పెద్దవడుగూరు మొదలగు పాఠశాల నుంచి కరస్పాండెంట్ మిత్రులు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా టీచర్ పై దాడిని ఖండిస్తూ వారిని వెంటనే అరెస్ట్ చేయాలని నినాదాలు చేస్తూ ఉపాధ్యాయులు పిల్లల ను దండించడం వారి మేలు కోరే తప్ప వేరే ఏమీ ఉండదు కానీ అలాంటి టీచర్ పై ఎటు వంటి కనికరం లేకుండా 15 మంది దాడి చేసి వారిని విడిపించడానికి వచ్చినటు వంటి పేరెంట్స్ మీద కూడా దాడి చేయడం ఏమైనా చర్య దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షంచాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో 1500 మంది టీచర్స్ కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు జనవరి 5 (ప్రజా జ్యోతి): పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల 57మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పంపిణి చేయడం జరిగింది.ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలు బాగాలేక అప్పులు చేసి ఆసుపత్రుల నందు ఆరోగ్యం చూపించుకుని తమ పరిస్థితి ఇదని తనకు అర్జీ పెట్టుకున్నా రని వారికి ఒక అన్నగా అండ గా నిలిచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం తో సోమవారం వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది అని ని తెలిపారు. మన నియోజకవర్గం లో దాదాపుగా 57మంది లబ్ధిదారులకు 19,33,331 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామ ని, రాష్ట్ర స్థాయిలో ఎక్కువగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన నియోజకవర్గం మన నియోజక వర్గం అని ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


## డిమాండ్ల సాధనకై సహకార సంఘ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 05 :** సిరివెళ్ల మండల కేంద్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ శిరివెళ్ల బ్రాంచ్ ఎదురుగా సహకార సంఘం సీఈవోలు సిబ్బంది ఉద్యోగులు సోమవారం రిలే నిరాహార దీక్షలు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవోలు యూనియన్ నేత కానాల దస్తగిరి ఆధ్వర్యంలో రుద్రవరం శిరివెళ్ల పెద్దకంబలూరు యాల్లూరు బోయిలకుంట్ల గోస్పాడు తదితర గ్రామాలలో ఉన్నటువంటి సీఈవోలు సహకార సంఘ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రేణుక అసిస్టెంట్ మేనేజర్లు సుబ్బరాయుడు షేక్షవలి ప్రియలతలకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో యూనియన్ నేత కానాల దస్తగిరి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం న్యాయబద్ధమైన పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారానికి పలు ఆందోళన కార్యక్రమాల ద్వారా కృషి చేస్తామని తెలిపారు. సీఈఓ లు మహబూబ్ భేగ్ అత్తర్ హుస్సేన్ భాస్కర్ జనార్దన్ అన్వర్ భాష మరియు సహకార సిబ్బంది పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష చేపట్టిన సహకార సంగం ఉద్యోగులు


### సహకార ఉద్యోగుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి. సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర,




**పత్తికొండ జనవరి 5 (ప్రజా జ్యోతి) :** సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక కేడిసిసి బ్యాంక్ ముందు సహకార సంఘం ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలు ఈనెల 9వ తారీకు వరకు చేపట్టడం జరుగుతుంది మొదటిరోజు దీక్షలో కూర్చున్న సహకార సంఘం ఉద్యోగులు రహంతుల్లా, గిడ్డయ్య, ఏసుప్రభుక్త, మల్లికార్జున, చాంద్బాషా, ఈ కార్యక్రమానికి మల్లికార్జున అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి,సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జీవో నెంబర్ 36ను వెంటనే పూర్తి అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని జీతభత్యాలు డ్యూటు పద్దులు రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 తర్వాత సహకార సంఘం లో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులైజేషన్ చేయాలని పి ఏ సి ఎస్ ల ద్వారా కాకుండా డిసిసిబి ల ద్వారా రైతులకు డైరెక్ట్ గా రుణాలు ఇస్తున్నారని దీనివల్ల పిఎసిఎస్ నిర్వీరం అయిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. 2019 మరియు 2024 పెండింగ్లో ఉన్న వేతన సవరణ వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షలు వరకు ఆరోగ్య భీమ కల్పించాలని వారు తెలిపారు. గ్రాజువిటీ చట్టాలకు అనుసంధానంగా వారికి వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో పత్తికొండ సొసైటీ ప్రెసిడెంట్ రంగప్ప బాలన్న హాజరై మద్దతు ప్రకటించారు. సాయంత్రం 5 గంటలకు దీక్షలో కూర్చున్న వారికి సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర,నిమ్మరసం ఇచ్చి లేపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం యూనియన్ నాయకులు రహంతుల్లా, గిడ్డయ్య నాయుడు ఎర్రి స్వామి మల్లికార్జున ఏసుప్రభుక్త,అన్ని సంఘాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కేసుల్లో నిందితుడుగా ఉండటంతో పార్టీ కార్యక్రమాలకు గంటా కృష్ణను దూరం పెట్టిన జనసేన





**తాళ్లపూడి, జనవరి 5, ప్రజా జ్యోతి న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గం, తాళ్లపూడి మండల జనసేన అధ్యకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న గంటా శివరామ కృష్ణ అలియాస్ కృష్ణ,పై కొవ్వూ రు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాల పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో అనేక కేసులు నమోదైనట్లు జనసేన పార్టీ దృష్టికి వెళ్లడంతో.ఈ నేపథ్యంలో, కృష్ణ పై నమోదైన కేసులపై వివరణ కోరుచూ, సంబంధిత అంశాలపై నిజానిర్ధారణ పూర్తయ్యే వరకు పార్టీ క్రమశిక్షణ చర్యలలో భాగంగా గంటా కృష్ణను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు లేఖను విడుదల చేశారు

## అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలకొల్లు దంపతులు మృతి.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 5.:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన భార్యాభర్తలు కొటికలపూడి కృష్ణ కిశోర్ (టిన్ను) (45), ఆశ (40) వాషింగ్టన్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారి కుమార్తె, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాద సంఘటనపై వారి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. కృష్ణ కిశోర్ దశాబ్ద కాలానికి పైగా అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్నారు. ఆ దంపతులు 10 రోజుల క్రితం పాలకొల్లు వచ్చి తిరిగి వెళ్లారు.మార్గంమధ్యలో దుబాయ్ న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు పుట్టినరోజు వేడుకలు



**కడప ప్రజాజ్యోతి జనవరి 5 :**కడప నగరం శంకరాపురంలో ఉన్న ఎమ్మార్పీఎస్ఎస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ఎస్ కడప నగర అధ్యక్షులు పెయింటి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎదురూరు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎన్. రాజా, యం.ఎస్.పి జిల్లా అధికారి ప్రతినిధి . మాత్తయ్య, బాబు, విహెచ్పిఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు ఆనం చిన్న సుబ్బయ్య, యస్ యస్ యు రాష్ట్ర అధ్యక్షులు చాప్పాటి నరేష్, యస్ యస్ యు ప్రధాన కార్యదర్శి భాస్కర్, నగర జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, బిట్టి వెంకట రమణ, ఎదురూరు వెంకటసుబ్బయ్య, పడిగేలపల్లె స్కూల్ చైర్మన్ వెంకటసుబ్బయ్య, గణేష్ ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ట్రెజరర్ శివ, శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్తగా వడ్డే వీరంజినేయులు



**డోన్ ప్రజా జ్యోతి :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు నిరంతరం అంకితభావంతో కృషి చేసిన డోన్ పట్టణానికి చెందిన వడ్డే వీరంజినేయులు వారిని ఉత్తమ కార్యకర్తగా గుర్తించి ప్రత్యేకంగా ప్రశంస పత్రం అందజేసింది. కార్యకర్తల సేవలను గౌరవిస్తూ రాష్ట్ర స్థాయిలో ఈ గుర్తింపు లభించడం డోన్ నియోజకవర్గానికి గర్వకారణంగా మారింది.పార్టీ కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షమ పథకాలను అర్హులైన వారికి చేరేలా కృషి చేయడం వంటి అనేక సేవలను వడ్డే వీరంజినేయులు ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వర్తించినందుకే ఈ గౌరవం దక్కిందని పార్టీ నేతలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వడ్డే వీరంజినేయులు తనను ఉత్తమ కార్యకర్తగా గుర్తించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే తన రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ ప్రోత్సాహం, మార్గనిర్దేశం అందిస్తూ సహకరిస్తున్న డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కి, సుజాతమ్మ గారికి,టీ ఇ కేశన్న గౌడ్ కి, టీ ఇ రాఘవేంద్ర గౌడ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం, ప్రజా సంక్షమమే లక్ష్యంగా మరింత ఉత్సాహంతో పనిచేస్తానని వడ్డే వీరంజినేయులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఉదయగిరికి కోహినూరు వజ్రం కాకర్ల....!

### కాకర్ల గురించి ఎవ్వరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తా ...!

### డా. ఓబుళాపురం

**ఉదయగిరి జనవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్) :**రాష్ట్రం లోనే నాడు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండి నేడు అభివృద్ధి పథంలో ప్రస్తుత ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న నాయకత్వంలో ముందడుగు లో ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలోని నర్రవాడ క్షత్రంలో నెలకొన్న వెంగమాంబ తల్లి పేరు పెట్టుకొని తెలుగింటి ఆడపడుచైన నీవు మీ కుటుంబం పార్టీలో నియోజకవర్గంలో ఒక కలుపు మొక్కలా తప్పుడు ఆరోపణలు చేయడం న్యాయమా .....?అని ప్రశ్నిం చారు. ఉదయగిరి నియోజకవర్గానికి ఇలాంటి ఎమ్మెల్యేని దేవుడే పంపించాడని నమ్ముకున్న ప్రజల మధ్యలో ఆమె వారి వెనుకున్న చెంచాగాల్ల ఆరోపణలు వారి మండలం ప్రజలకే నీచంగా అనిపిస్తున్నాయన్నారు. నేడు చెందుతున్న అభివృద్ధి నాడు ఏ నాయకుని అధికారంలో చూడలేదని ప్రతి ఒక్కరు ఉదయగిరి శాసనసభ్యులకు అభినందనలు తెలుపుతూ చిన్న పెద్ద తేడా లేకుండా కాకర్ల సురేష్ అన్న నాయకత్వం గౌరవిస్తూ నీరాజనాలు పలుకుతుంటే



అలాంటి వ్యక్తి మీద మీరు ఇలాంటి దుష్ప్ర చారం చేయడం చాలా దురదృష్టకరమన్నారు వారి భవిష్యత్తుకు అది శాపం అవుతుందని కర్మ ఎవ్వరిని వదిలిపెట్టదన్నారు. తన ఇంటి బిడ్డల్లా ఆడపడుచులకి ఎంతో గౌరవం ఇస్తూ మన నియోజకవర్గము మెట్ట ప్రాంతమైన క్షత్రస్థాయికి తీస్కుళ్లాలని ఎంతో కృషి ప్రయత్నం చేస్తున్న మహనీయుడు ఉదయగిరి ఎమ్మెల్యే మీద తప్పుడు మాటలు పలికించడం చీకటి పరిణామమన్నారు. ఆమెను ఎవరు వెనకుండి డైరెక్షన్ చేస్తున్నారో వారే తనకు తానే కుటుంబాన్ని తనను అవమానానికి గురయ్యే విధంగా చేస్తున్నారని హితవు పలికారు.ఆయన మీద బురదజల్లే వ్యవహారం ప్రజలు చూస్తున్నారని సహనం అనేది కొంతవరకేనని తన అభిమానులు పార్టి నాయకులు సహనం కోల్పోతే ఏమవుతుందో ఆలోచించుకోండన్నారు. శత్రువులే లేని అందరి అభిమాన నాయకుడు కాకర్ల అని తెలిపారు. కాబట్టి తప్పుడు ఆరోపణలు చేయకుండా నీకు ఒక ఫ్యామిలీ ఉంది వారెంత అవమానానికి గురి అవుతారో ఆలోచన చెయ్యమని ఆలోచించుకోవాలన్నారు. మన ఉదయగిరి నియోజకవర్గం లో కాకర్ల సురేష్ అన్న చేస్తున్న అభివృద్ధికి కొంతమంది ఓర్వలేక ఏదో దుష్ట ప్రచారం ఆమె చేత చేయించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు ఆమె కూడా కొంచెం ఆలోచించుకోవాలని గౌరవమైన జీవితం జీవించడానికి అనువైన మార్గాలు అవకాశాలు చూడాలి కానీ ఈ లాంటి నీచమైన నిజంలేని ఆరోపణలు చేసి చెడ్డ పేరు తెచ్చుకోకూడదని ఒక చెల్లిలా భావించి తనకు మంచి మనసు కలిగించమని దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

## ఇండస్ట్రియల్ పార్క్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 05 :** ఆళ్లగడ్డ మండలం కృష్ణాపురం గ్రామంలో ప్రభుత్వం వారు ఇండస్ట్రీస్ కోసం రెండు వందల ఎకరాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా 46 ఎకరాలలో టెండర్లకు పిలువగా 36 ఎకరాల గాను 20 కోట్లకు టెండర్లకు రావడం జరిగిందని అందులో భాగంగా 10 కోట్ల రూపాయలతో రోడ్లకు భూమి పూజ చేసి స్టార్ట్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.గత ప్రభుత్వంలో భూములు కనిపిస్తే చాలు వైసీపీ నాయకులు వారింట్లో పని చేసే వారిపై రాపించుకోవడం చేసేవారని ఎప్పుడూ కూడా ప్రజలకు ఉపయోగపడేలాగా ఏమీ చేయలేదని తెలిపారు, మొత్తం మన ఆళ్లగడ్డకు ఇండస్ట్రీస్ వస్తున్నాయంటే ఎలక్షన్ల సమయంలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలేనని, అందులో భాగంగా ఉయ్యాలవాడ మండలం గోవింద పల్లెలో సోలార్ ప్లాంట్ ఒకటి తర్వాత కృష్ణాపురం గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఒకటి ఇలా ఎన్నో ఇండస్ట్రీలు వస్తున్నాయంటే లోకేష్ అన్న ముఖ్య కారకుడని మంత్రి లోకేష్ కు ఆళ్లగడ్డ ప్రజల తరఫునుండి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు శిల్పకళాకారులకు ఇక్కడ కట్టుకోవడానికి ఇవ్వడం జరిగిందని, ఇదే కాకుండా ఎవరైనా ఇండస్ట్రీస్ పెట్టాలనుకుంటే ఇక్కడ 200 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని, ఇక్కడ పెట్టడం వల్ల ఆళ్లగడ్డ తాలూకా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించిన వారవుతారని అఖిల ప్రియా అన్నారు.గత రెండు రోజుల క్రిందట సాక్ష పేపర్లో తిప్పారెడ్డి పల్లెలో భూమి పూజ చేసిన వాటికే మళ్లీ చేశారని రాయడం జరిగింది, అలాగే హాస్పిటల్ కూడా మేము చేస్తే మీరు ఓపెనింగ్ చేశారని రాశారు. దానికి సంబంధించి నేను ఒకటే చెబుతున్నా, నేను మంత్రిగా ఉన్నప్పుడు తిప్పారెడ్డి పల్లెకు సబ్ స్టేషన్ మంజూరు అవడం జరిగిందని మీరు భూమి పూజ చేశారే గాని సబ్ స్టేషన్ కట్టలేకపోయారని, హాస్పిటల్ కూడా మేము మంజూరు చేస్తే మీ శిలాఫలకాలు పెట్టుకొని ఏదో కట్టించామన్నారు. చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడితే మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునే వాళ్ళు ఎవరూ లేరు, ఆళ్లగడ్డ ప్రజల కోసం చంద్రబాబు నాయుడు ఎంతో చేస్తున్నారని



ఆయన్ని మాట్లాడితే ప్రజలే మీకు బుద్ధి చెబుతారని అఖిల ప్రియా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గ్రామసభను తిరస్కరించిన తోలాపి గ్రామస్తులు

- మరలా రీ సర్వే సమగ్రవంతంగా చేపట్టాలని డిమాండ్
- గత రీ సర్వే లో లోపాలు ఉండటంతో ఇబ్బందులకు గురి అవుతున్నామంటూ వెల్లడి
- అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిశరించాలి
- పూర్తిస్థాయిలో రీ సర్వే చేపట్టాకే పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకుంటాం

**పొందూరు , జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొందూరు మండలం లో 29 పంచాయతీలలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు దిగ్విజయంగా నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా మండలం తోలాపి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కేంద్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పథకం స్తానంలో ప్రవేశపెట్టిన వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ యోజన పథకం పై గ్రామసభ సక్రమంగా జరిగినప్పటికీ పట్టాదారు పాసు పుస్తకాల విషయంలో గ్రామస్తులు గ్రామసభను తిరస్కరించారు. గతంలో రీ సర్వే లో లోపాలు ఉండటంతో గత రెండు సంవత్సరాలుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ,మరలా పూర్తిస్థాయిలో రీ సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ వన్ బీ లు ,పట్టాదారు పాస్ పుస్తకాలు ఏవీ సరిగ్గా లేవని ఉన్నత అధికారులు జోక్యం చేసుకుని తమ సమస్యను పరిష్కరించిన యెడల ప్రభుత్వం అందించే పట్టాదారు పుస్తకాలను తీసుకుంటామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో సర్పం



చ్ పప్పల శ్రీనివాస రావు , వైస్ సర్పంచ్ పప్పల శ్రీనివాస రావు , ఎంపీటీసీ పప్పల కల్యా ణి ,పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ దుంపల సత్యం, మాజీ ఎంపీటీసీలు పప్పల అప్పలనాయుడు , పొన్నాడ రామకృష్ణ ,మాజీ సర్పంచ్ పొన్నాడ రామారావు ,ఆర్. ఐ ప్రశాంతి ,పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ ,విఆర్వో ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వింజమూరు ఎంపీపీ మరోసారి టిడిపి కైవసం..

### వింజమూరు ఎంపీపీ గా వనిపెంట హైమావతి ఏకగ్రీవం..

### నాటకీయ పరిణామాల మధ్య ఎంపీపీ ఎన్నిక..

**వరికుంటపాడు (వింజమూరు) జనవరి 5 (ప్రజాజ్యోతి ప్రతినిధి). సంతోష్ :** రాజకీయ నాటకీయ పరిణామాల మధ్య గత వారం రోజులు జరుగుతున్న హైడ్రామాకు తెరదించుతూ వింజమూరు ఎంపీపీ ఎన్నిక భారీ బందోబస్తు మధ్య జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు సమక్షంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి నిర్మలాదేవి ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు.వింజమూరు మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీలు ఉండగా, సెగ్మెంట్ వన్ ఆనంగి రమణయ్య, సెగ్మెంట్ 3 వనిపెంట హైమావతి, సెగ్మెంట్ 5 సాధ మౌనిక, కాటేపల్లి పల్లా పురుషోత్తం, శంఖవరం బసిరెడ్డి సుమలత, బుక్కాపురం కాటం ప్రసన్న,ఆరు మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. ఫోరం సరిపోవడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. వింజమూరు నడి మూరు సెగ్మెంట్ 3ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతిని ఎంపీపీగా వింజమూరు సెగ్మెంట్ 1 నుండి ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య ప్రతిపాదించగా, శంఖవరం ఎంపీటీసీ సభ్యురాలు ఉపాధ్యక్షురాలు బసిరెడ్డి సుమలత బలపరిచింది. ఒకే నామినేషన్ రావడంతో, పోటీ లేకపోవడంతో, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. గత వారం రోజులుగా వైసిపి, టిడిపి ఇరువర్గాలు క్యాంపులు నడిపారు. టిడిపి ఎం పీ టీ సీ లను వైసిపి నాయకులు కిడ్నాప్ చేశారు. అయినప్పటికీ 6 మంది ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉండి తెలుగుదేశం పార్టీని గెలిపించారు. కలిగిరి సి ఐ వెంకట నారాయణ సమక్షంలో ఎస్సై



వీర ప్రతాప్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం వనిపెంట హైమావతి రిటర్నింగ్ అధికారి నుండి డిక్లరేషన్ ఫారం ను అందుకున్నారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారి నిర్మలాదేవి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పలువురు నాయకులు ఎంపీపీ వనిపెంట హైమావతిని, వనిపెంట సుబ్బారెడ్డి గారిని మిగిలిన ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ అందరికీ శుభాకాంక్షలు తెలిపి, అండగా నిలిచిన ఎంపీటీసీలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెంగమాంబ ఆరోపణలో నిజం లేదు

**ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు అన్న....! మట్ల శాంతి**

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై వచ్చినటువంటి ఆరోపణలు నిజం లేదు...!**

**తీవ్రంగా ఖండించిన మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి**

**ఉదయగిరి జనవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలం మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి మన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న పై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని. ఈ సందర్భంగా మట్ల శాంతి మాట్లాడుతూ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నపై హవాక్కులు చవాక్కులు పేలుస్తున్న వెంగమాంబ కి నేనొక్కటే చెప్పదలుచుకున్న మా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న మీద బురద చల్లాలి అని నువ్వు మాట్లాడుతున్న మాటలు నమ్మడానికి ఇక్కడ ఎవరు సిద్ధంగా లేరని మా ఎమ్మెల్యే ఎలాంటివారో మాకే కాదు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు ఆయన ఎంతో ఉన్నతమైన జీవితాన్ని వదులుకొని తన పుట్టిన గడ్డ వెనుకబడింది అన్న ఆవేదనతో తన సొంత ప్రజలకు తాను సేవ చేయాలి అన్న మంచి ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చాడని అందరికీ తెలిసిన విషయమే ఆయన ఒక లక్ష్యంతో ఇక్కడికి వచ్చాడు ఆయన ఎమ్మెల్యే అయినప్పటినుండి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని మట్ల శాంతి అన్నారు. ఆయన ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపుగా నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మహిళలతో అధికారులతో అందరితో మమేకమై అందరిని ఎంతో గౌరవంగా ముఖ్యంగా మహిళలు విషయంలో ప్రజలు మహిళా నేతలు మహిళా అధికారులు ఎవరు కలిసిన ఆయన ఎంతో గౌరవంగా మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి ఒక్క ఆడబిడ్డను అమ్మ తల్లి అని సంబోధిస్తూ ఎంతో గౌరవంగా వారి సమస్యలను తెలుసుకొని మొదటి ప్రాధాన్యత గానే పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఆయన ప్రజల మనిషి ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలబడే నాయకుడని ఆయన పక్షపాతి కాదని ఆయన దయాగుణం భ్రాతృత్వం మంచితనం కలిగిన టువంటి గొప్ప మహోన్నత మైన వ్యక్తి ఈ ప్రాంతంలో చదువుకొని విదేశాలకు వెళ్లి స్థిరపడి సొంత ప్రాంత ప్రజలు అనేక కుటుంబాలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం సొంత ప్రాంతంలో ప్రజలకు సేవ చేసి వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగు పరిచి మంచి జీవితాన్ని ఈ ప్రాంత ప్రజలకు కుటుంబాలకు అందించాలని లక్ష్యంతో ఉన్నత చదువులు చదివి, ఎన్నో ఆర్గనైజేషన్లో వివిధ హోదాల్లో పని చేసినటువంటి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న మహిళలను కించపరుస్తారు అని వెంగమాంబ చెప్పడం అబద్ధమని ఆమె మాటల్లో ఏమాత్రం నిజం లేదని ఆమె వెనక నుండి కొంతమంది ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న అభివృద్ధి బాటలో ముందుకు కొనసాగుతూ ఉంటే చూసి వారవలేని కొందరు ఆమె చేత మా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న పై బురద చల్లని చేస్తున్న ప్రయత్నం అని ఆమె అన్నారు ఇలాంటి కల్లబొల్లి మాటలు చెబితే ఇక్కడ నమ్మడానికి అంత అమాయకులు ఎవరూ లేరని ఆయన ఏంటో ఆయన అలాంటివారు మాకు అందరికీ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని ఆమె అన్నారు ఇది నియోజకవర్గ ప్రజలు ఎవరు నమ్మరని గుర్తు చేశారు. కొంతమంది వెంగమాంబ ను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న ప్రతిష్టను దిగజార్చాలని ప్రయత్నిస్తున్నారని వారి కలలు ఎప్పటికీ నెరవేరవని ఆమె అన్నారు. ఇప్పటికీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న ఒక ఇంటి ఆడబిడ్డ పై ప్రజలలో సమాజంలో నిలబెట్టకూడదు అనే ఉద్దేశంతోనే అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు మహిళల గౌరవాన్ని కించపరచకూడదు అనే ఉద్దేశంతోనే ఓపికతో ఉన్నారని ఆ విషయం విలేకరుల సమావేశం ద్వారా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేయడం జరిగిందని తెలిపారు .ఇప్పటికైనా వెంగమాంబ చెప్పుడు మాటలు వినకుండా వాస్తవం గ్రహించి నిన్ను అడ్డం పెట్టుకొని చేయాలనుకుంటున్నా కుట్రను గుర్తించి వాస్తవం గ్రహించి వారి వలన బలి పశువు కావద్దని కోరారు. అంతేకాకుండా సమాజంలో మహిళలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మహిళలకు గౌరవం కల్పించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్త నుంచి నాయకులు మహిళా నేతలకు ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరికి అధినాయకత్వం శిక్షణా తరగతులు ఇప్పించి ప్రజలతో ఏ విధంగా మమేకం అవ్వాలి ప్రజలకు ఎటువంటి విలువలు ఇవ్వాలి అని నేర్పించే క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అటువంటి క్రమశిక్షణ గల మా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అమెరికాలో ఎంతో గొప్ప జీవితాన్ని వదులుకొని నియోజకవర్గంలో ప్రజల కష్టపడుతున్న కష్టాలను గుర్తించి ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు గ్రామ గ్రామాన తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఉదయగిరి రూపరేఖలు మార్చాలని దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారని అటువంటి వ్యక్తిపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై వస్తున్న ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బూటకపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం నీతులు వల్లించడం హాస్యాస్పదం

**– ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే**

**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం ఆయన స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం బూటకపు హామీలతో గద్దె నెక్కిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షమం విస్మరించిందని, కనీసం 18 నెలల్లో ఒక్క నూతన పించిన్ కానీ, ఒక సాగునీటి ప్రాజెక్టు కానీ పూర్తి చేయలేదని విమర్శించారు. దాదాపు గత 50 సంవత్సరాల నుండి పెన్నా ఏటి భూమిని సాగుచేస్తున్న రైతులకు ప్రత్యామ్నాయం, పరిహారం లేకుండా భూమి ని ఏపిఐఐసి కి కేటాయించామంటే ఊరుకోమన్నారు. అపెరల్ పార్క్ గతంలో వరదరాజుల రెడ్డి అనూనయులకు కేటాయించిన భూములలో నేటికీ ఒక పరిశ్రమ లేదన్నారు. చౌడూరు రైతులకు న్యాయం చేయని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామన్నారు. తమను అభివృద్ధి నిరోధకులని ఎమ్మెల్యే అంటే అభివృద్ధి సాదకులమని ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు అంటున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ సహకారంతో తాను ఎమ్మెల్యే గా, తమ మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మదేవి, వైస్ ఛైర్మన్లు ఖాజా మోహిద్దీన్, బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు అమృత్ పథకం క్రింద మంచినీరు, ప్రొద్దుటూరు -- ఆర్టీపిపి బ్రిడ్జ్, నూతన ఆర్టీసి బస్టాండ్ నిర్మాణం, నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం, గ్రామ, వార్డు సచివాసయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సిసి రోడ్లు, కాల్వలు, రహదారుల విస్తరణ, డివైడర్, సెంటర్ లైటింగ్, వైఎస్ఆర్ అగ్రి ల్యాబ్, మున్సిపల్ గాంధీ పార్కు, రామేశ్వరం పార్కు, థర్డ్ కాలనీ పార్కు ఆధునీకరణ, శివాలయం సెంటర్ లో జాతీయ జెండా ఏర్పాటు, 110 కోట్లతో నాడు -- నేడు క్రింద పాఠశాలల ఆధునీకరణ, వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధి పనులు చేశామని వివరించారు. కాగా ఈ నేపథ్యంలో తాము అభివృద్ధి చేస్తే ఎలా ఓడామని ప్రశ్నిస్తున్న టిడిపి నాయకులు గెలిచింది బాబు మోసం ఓడింది ప్రజల విశ్వాసమని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆదివారం రాత్రి పట్టణంలోని జార్జ్ క్లబ్ లో జూదమాడుతున్న వారిని ప్రొద్దుటూరు డీఎస్పీ పూతి భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పోలీసులు అదుపులోకి తీసుకోవడం అభినందనీ యమన్నారు. కాగా గత వైసీపీ హయాంలో జూదాన్ని నిలువరిస్తూ క్లబ్ లను జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మూసి వేయించారని, కానీ వాటిని కూటమి ప్రభుత్వం తిరిగి అందుబాటులోకి తేవడం బాధాకరమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కూడా క్లబ్ ల కోసం పోరాడారని తెలిపారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వస్తే తిరిగి జూదాన్ని నివారిస్తామని, ఒకవేళ అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తాను రాజీనామా చేస్తానన్నారు. కాగా జార్జ్ క్లబ్ లో పోలీసులు జూదమాడే వారిని అదుపులోకి తీసుకోవడం తో పాటు వారికి క్లబ్ లోనే బెయిల్ మంజూరు చేయడం బాధాకరమైనా, పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తమ తెలంగాణ రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన విజ్ఞప్తి మేరకు ఆపారని, అవసరమైతే స్పీకర్ నిజ నిర్ధారణ కమిటీ వేయాలని కోరటం వెనుక రాయలసీమ, నెల్లూరు రైతులను నట్టేట ముంచారని అర్థమవుతుందన్నారు. ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి ఖండించక పోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనిపై చంద్రబాబు కు అనుకూల మీడియా లో రోత రాతలు బాధాకరమన్నారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్ట్ వైసీపీ పాలనలో తెచ్చిందే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**

**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 81 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



నడవలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను ఏర్పాటు చేశారు.

**ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు :** పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) _. ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 67 అర్జీలు స్వీకరణ**



**బాపట్ల జనవరి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలోని ప్రజల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి జిల్లా ఎస్పీ మొత్తం 67 అర్జీలను స్వయంగా స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త మరియు అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ప్రేమ పేరుతో మోసాలు, నగదు లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులు తదితర అంశాలపై అర్జీదారులు తమ సమస్యలను విన్నవించారు. ఈ అర్జీలన్నింటినీ చట్టపరిధిలో విచారించి, నిర్ణీత గడువులో పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. అర్జీలపై సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఎస్పీ, ఫిర్యాదు అంశాలను లోతుగా విచారించి వాస్తవాలు నిర్ధారితమైతే తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తీసుకున్న చర్యలపై నివేదికలను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ పి. ప్రభాకర్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి ఉత్తమ కార్యకర్తల అవార్డు అందజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జనవరి 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తమ కార్యకర్తల అవార్డు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి హాజరై ఇటీవల జరిగిన సుపరిపాల నకు తొలి అడుగు కార్యక్రమం లో మంచి ప్రతిభ కనబరిచిన గుంతకల్లు నియోజకవర్గం లోని మూడు మండలాల్లో ఉన్న 27 మంది కి ఉత్తమ కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్త ల అవార్డులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణ స్వామి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని, ఉత్తమ కార్యకర్త అవార్డులు పొందిన వారు ప్రతి కూడా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి పార్టీ కోసం మరింత కష్టపడాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

**– తహసీల్దార్ సంజీవ రెడ్డి**




**దువ్వూరు,జనవరి 05 ( ప్రజా జ్యోతి) :** అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పని సరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివ కుమార్,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కడప నగరపాలక సంస్థ ఉ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




**కడప ప్రజాజ్యోతి జనవరి 5 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ గారు ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఏ విభాగానికి సంబంధించిన సమస్య అయినా ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకొని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డ్రైనేజీ మరియు రోడ్లకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా అందాయని, వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గౌరవ కమిషనర్ తెలిపారు.

## కడప నగరపాలక సంస్థ కమిషనర్ మార్నింగ్ విజిట్



**కడప ప్రజాజ్యోతి జనవరి 5 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం ఉదయం మార్నింగ్ విజిట్‌లో భాగంగా నార్త్ మరియు వెస్ట్ జోన్లలో పర్యటించారు.మొదటగా 30వ డివిజన్‌ను సందర్శించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం మెయిన్ రోడ్ల స్వీపింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని, కాలువలు తప్పనిసరిగా రోజూ శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తదుపరి వెస్ట్ జోన్ పరిధిలోని విజయదుర్గ కాలనీని సందర్శించి, స్థానిక ప్రజలతో మమేకమై చెత్తను ప్రతిరోజూ తొలగిస్తున్నారా, కాలువల శుభ్రత జరుగుతుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీధి కుక్కల కోసం ప్రత్యేక ఫీడింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం ఓల్డ్ బస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన కమిషనర్, అక్కడ భోజన నాణ్యతపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసరాలు ఎప్పుడూ శుభ్రంగా, నీట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## స్వామి వివేకనంద జయంతి ఉత్సాహలను పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం



**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో యువజాగృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామక్రిష్ణా మిషన్ కళాశాల సంయుక్తంగా నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా రామక్రిష్ణా మఠం సెక్రటరి స్వామి అనుపమానంద విచ్చేసి మాట్లాడుతూ వివేకానందుని యొక్క సందేశాన్ని గురించి వివరించారు. ముఖ్యంగా ఏకాగ్రత, పట్టుదల, ఓర్పు లక్షణాలు అలవర్చుకొని విద్యారులు ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని పలు ఉదాహరణలు తీసుకుని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. జయచంద్రారెడ్డి, డీన్ ప్రొఫెసర్ నాగరాజు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ హరినాథ్ రెడ్డి, బోదనా, బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు. స్వామి వివేవానంద ముఖ్యమైన సూత్రం లేవండి, మేలుకొనండి గమ్యం చేరేదాకా ఆగోద్దు యొక్క తత్త్వం గురించి విద్యార్థులకు విశ్లేషించారు. వివేకానందుని యొక్క సిద్ధాంతాలు సలహాలను విద్యార్థులు అలవరుచుకొని జీవితానికి అన్వయించుకోవాలని సూచించారు.

## అనంతగిరి మండల ప్రజాపరిషత్ నూతన అధ్యక్షరాలుగా తడ బారికి మెతుల ఏకగ్రీవఎన్నిక.



**అనంతగిరి మండలం. జనవరి 5.:** ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంత గిరి మండలం. అనంతగిరి మండల ప్రజా పరిషత్ నూతన అధ్యక్షరాలుగా తడబారీకి మెతుల ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు ఎన్నికైనమెతుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిల కలగెడ్డ సెగ్మెంట్ ఎం.పీ.టీ సభ్యురాలు. అవిశ్వాసం తీర్మా నం నేపథ్యంలో ఐదవ తేదీ సోమవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.పీ ఎన్నిక ఎన్నికల అధికారి సమక్షంలో నిర్వహించగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎం.పీ.టీ.సీ సభ్యులు ఐదుగురు. తెలుగు దేశం పార్టీ.బిజెపి పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీటీ.సీ సభ్యు లు ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు పూర్తి మద్దతు తెలపడంతో ఆమె ఎన్నికయ్యారు మొత్తం14.మంది ఎం. పీ.టీ.సీ సభ్యులు ఉన్నప్పటికీ మిగతా ఏడుగురు సభ్యులు ఎన్నికకు హాజరు కాలేదు. ఏడుగురు సభ్యుల మద్దతు ఉండడంతో అధ్యక్షరాలుగా మెతుల ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షరాలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వైఎస్ఆర్ పార్టీ ఎంపీటీసీ సభ్యులకు టి.డి.పి.బి.జె.పి సభ్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజల అభివృద్ధి తో పాటు . వైయస్సార్ పార్టీ నీఅభివృద్ధి పరచడమే తన మొదటి కర్తవ్యం అని ఎం.పీ.పీ హోదాలో ఎల్లవేళలా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఇది మరపురాని రోజు అని ఆమెగుర్తు చేశారు. ప్రస్తుత నూతన ఎం.పీ.పీ. పార్టీలో అనేక పదవులు చేపట్టి పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారు.

## బెస్త సంక్షమ కార్పొరేషన్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల జనవరి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** విజయవాడ గొల్లపూడిలోని బీసీ భవనంలో బెస్త సంక్షమ, అభివృద్ధి కార్పొరేషన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షమ శాఖ మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరై, కార్పొరేషన్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మంత్రివర్యులతో కలిసి కార్యక్ర మంలో పాల్గొని, బాపట్ల పట్టణానికి చెందిన చాపా సోమయ్య ని బెస్త సంక్షమ,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ బెస్త సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షం చారు.కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాపా సోమయ్య కి శుభాకాంక్షలు తెలిపారు. బెస్త వర్గ సంక్షమం, ఉపాధి అవకాశాలు, సామాజిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నా రు.ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమం బెస్త వర్గ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

## గ్రామ సభలతో వికసిత్ భారత్‌ఉజి రామ్ జి పథకానికి విస్తృత ప్రచారం

### ఉ జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్



**బాపట్ల జనవరి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్‌ఉజి రామ్ జి'గా పునర్నామకరణ చేసిన నేపథ్యంలో, గ్రామ స్థాయిలో విస్తృతంగా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా గృహోర్జీ పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా సంవత్సరానికి 125 రోజులు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికకు అనుసంధానంగా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిరుపేదలకు బలమైన భరోసా ఇవ్వడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 'వికసిత్ భారత్‌ఉజి రామ్ జి' పథకానికి సంబంధించిన గోడపత్రాలు, కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి పేరు మార్చిన విషయాన్ని ప్రజల్లోకి తీసుళ్లేందుకు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ నేరుగా విని, అక్కడికక్కడే పరిష్కార సూచనలు ఇచ్చారు. కొన్ని అర్జీలను క్షత్రస్థాయిలో పరిశీలించాలని, మరికొ న్నింటిపై సమగ్ర విచారణ చేపటాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిరగనివ్వకూడదని స్పష్టం చేశారు. గత నెలలో బాపట్ల జిల్లాలో 1,009 ఈ-ఫైళ్లు నమోదు కావడం గమనార్హమన్నారు. రెవెన్యూ శాఖలో అధికంగా ఈ-ఫైళ్లు నమోదవుతుండగా, ఏపీఎస్ ఆర్టీసీ, విద్యుత్ శాఖల్లో ఒక్క ఫైల్ కూడా నమోదు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులందరూ ఐజీఓటీ ( ఐ గాట్ ) ద్వారా తప్పనిసరిగా నైపుణ్య శిక్షణలు పొందాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికే ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో 1.28 లక్షలు, విద్యాశాఖలో 53 వేల శిక్షణలు పెండింగ్‌లో ఉండడంపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే శిక్షణలకు ప్రాధాన్యం ఇవ్వాలని హెచ్చరించారు.ఎన్నికల ఓటర్ల జాబితా సవరణలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పర్చూరు, చీరాల నియోజకవర్గాలు, యద్దనపూడి, కారంచేడు మండలాల్లో ఫారం-7, ఫారం-8 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆర్వోలను ఆదేశించారు. అలాగే జిల్లాలో రెడ్‌క్రాస్ సభ్యత్వం పెంచడం, ఆర్మీ ఫ్లాగ్ డే, అమరవీరుల కుటుంబాల కోసం విరాళాల సేకరణను మరింత విస్తృతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన విశిష్ట, డీఆర్ఓ గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, వీక్షణ సమావేశం ద్వారా ఆర్డీఓలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు పోలీసులను ప్రశంసించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి - రాచమల్లు



**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు ఆడబిడ్డల తరఫున, మా పార్టీ తరఫున ప్రొద్దుటూరు పోలీసులు, జిల్లా ఎస్పీ, ప్రొద్దుటూరు డిఎస్పి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, జూద గృహాలపై, జార్జి క్లబ్ పై పోలీసులు దాడులు చేసి నిష్పక్షపాతంగా కేసులో నమోదు చేశారని,ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ శ్రీరామ్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్న తీరు ప్రశంసించ తగ్గ విషయమని,2019 వ సంవత్సరం నుంచి మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో గాని , ప్రొద్దుటూరులో కానీ ఎక్కడ జూదం లేకుండా చేశారని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్దాయన వరదరాజుల రెడ్డి జార్జి క్లబ్బు లో జూదం ఆడేందుకు అనుమతిప్పించారని,అభివృద్ధికి అనుమతులు తేవాలని పెద్దాయనకు లేదని, పోలీసులను ప్రశంసిస్తూనే ఒక చిన్న విషయంలో బాదేస్తోందన్నారు. జూదరులు గృహాల్లోనూ, కంచట్లల్లోనో ఆడుతూ పట్టుకుంటే పోలీస్ స్టేషన్కు తీస్తుళ్లి అక్కడ వారికి బెయిల్ ఇస్తారు, కానీ నిన్న రాత్రి పొద్దుటూరు జార్జి క్లబ్లో పట్టుకున్న జూదరులకు క్లబ్బులోనే బెయిల్ ఇవ్వడం ఏమిటి? వారిలో డాక్టర్లు, న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని అలా చేసి ఉండొచ్చని నేను అనుకుంటున్నానని పత్రిక ముఖంగా తెలియజేశారు.

## ఆయుర్వేద వైద్యుడు ఎండి జమాల్ ఖాన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అరుదైన అవార్డు సన్మానం.



**చింతూరు :** గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వం తరఫున విశాఖపట్నంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెసి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించి అరుదైన అవార్డు మెమొంటో అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అఫేర్స్ ద్వారా జరిగిన సభలో ఫార్మర్స్ వైస్ ఛాన్సర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ డాక్టర్ ముర్రి ముత్యాల నాయుడు. అండర్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ రాజకుమార్ డిప్యూటీ డైరెక్టర్ మై భారత్ విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జి మహేశ్వరరావు చేతులమీదుగా జమాల్ ఖాన్ కు మెమొంటోను అందజేసి శాలువాతో సన్మానించారు. మై భారత్ విశాఖపట్నం పేరుతో ఏర్పాటైన ఈ సభకు చత్తీస్గఢ్,జార?ఒడ్,ఒరిస్సా రాష్ట్రాల నుండి స్పోర్ట్స్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొహమ్మద్ జమాల్ ఖాన్ సభను ఉద్దేశించి మాట్లాడారు. యువకులు దేశానికి వెన్నెముకగా ఉంటారని యువశక్తి దేశానికి దిశ నిర్దేశం గా ఉంటూ బలీయంగా ఉండేటట్లు తోడ్పాటుగా ఉంటుందని అన్నారు. దేశ భవిత దేశ పురోభివృద్ధి, ప్రపంచ దేశాల్లో గుర్తింపు తేవాలన్న యువశక్తి పైనే ఆధారపడి ఉందన్నారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలు గుర్తు చేశారు. ప్రతి ఒక్క యువకుడు శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని క్రమశిక్షణ దేశభక్తి మంచి ఆహారం అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. నేడు దేశ వ్యాప్తంగా ప్రజలను కల వర పెడుతున్న భయంకర వ్యాధులు వాటి నుండి జాగ్ర త్తలు పాటించాలని ఆహార అలవాటను ఆరోగ్యా నికి మేలు చేకూరేలా చేసుకోవాలని అప్పుడే మంచి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా సిద్ధిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. నేటి ఆధునిక కాలంలో యువత అన్ని రకాల రంగాలలో రాణిస్తుందని ప్రపంచ దేశాలకు తీసిపోని విధంగా ఎదగాలని మన భారత దేశంలో భారతీయుడుగా పుట్టి దేశ విదేశాల్లో సాంకేతికా రంగంలో దూసుకుపోతున్నారని తెలిపారు...విజ్ఞానం వికాసమే భారత దేశ భవితవ్యం.. విజ్ఞానంతో పాటు వికాసమే భారత దేశ సౌభాగ్యత్వానికి భవితవ్యం అని ప్రతి ఒక్కరు గెలుపుని స్ఫూర్తిగా తీసుకొని దేశ భవిష్యత్తును ప్రపంచ దేశాల మూలలకు చాటేలా పాటుపడాలన్నారు. మేధావులు విద్యావంతులు గొప్ప సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువత దృష్టి తన ఎదుగుదలతో పాటు దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చేలా ఆలోచనలో ఉండాలని ఒక్క ఆలోచన 100 మందిని కదిలించేలా ఉండాలన్నారు. భారతదేశంలో విద్యావంతులు మేధావులకు కరువు లేదని వారే మనకి ఆదర్శమని వారు చూపిన మార్గంలో నడిచినట్లయితే విజయం సిద్ధిస్తుందన్నారు. అనంతరం పలువురిని శాలువాలు మెమొంటోళ్లు అందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అండర్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జీ మహేశ్వర రావు డిప్యూటీ డైరెక్టర్ మై భారత విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వరరావు స్కూల్ ఆఫ్ జర్నలిజం న్యూఢిల్లీ నుండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

### రోడ్డు భద్రత స్టిక్కర్ల ఆవిష్కరణ

### జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా కార్యక్రమం

### చట్టి గ్రామంలో ఆటో డ్రైవర్లకు రహదారి నియమాలపై శిక్షణ

### “శిక్షణతో భద్రత ఉ సాంకేతికత” నినాదంతో అవగాహన



**చింతూరు,జనవరి 05 (ప్రజాజ్యోతి):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా సోమవారం చింతూరు మండలం చట్టి గ్రామంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించగా,రోడ్డు భద్రతకు సంబంధించిన స్టిక్కర్లను ఆవిష్కరించారు.ఈ విషయాన్ని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బండారు చల్లారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ,ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారి భద్రత కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని చెప్పారు. “శిక్షణతో భద్రత ఉ సాంకేతికత” అనే నినాదంతో వాహనదారుల్లో భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.దీనిలో భాగంగానే సోమవారం చట్టి గ్రామంలోని ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చట్టి అడ్డాలోని ఆటో డ్రైవర్లు, సామాన్యప్రజలు,రవాణాశాఖసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ జిల్లా లో భగ్గుమన్న పాత కక్షలు



గ్రామ శివారులో కాపు కాచివేటకొడవళ్లతో దాడి చేసిన ప్రత్యర్థులు..





**ఎమ్మిగనూరు జనవరి 05 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కందనాతి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. స్థానికులు వెంకటేశ్, పరమేశ్, గోవిందు్న సోమవారం ప్రత్యర్థులు వేటకొడవళ్లతో నరికారు.ఈ దాడిలో వెంకటేశ్, పరమేశ్ అక్కడికక్కడే మృతి చెందగా గోవిందు్క తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికంగా ఒక్కసారిగా భయాందోళనలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీ సులు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు.వెంటకేశ్, పరమేశ్ మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. గోవిందు్న ఆస్ప త్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గోవింద్ స్టేట్ మెంట్ను రికా ర్డు చేసినట్లు సమాచారం.ఈ కేసునుత్వరగాఛేదిస్తామనితెలి పారు.

# పారిశుద్ధ్య కార్మికుల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలి




**బుట్టాయిగూడెం జనవరి 5 (ప్రజా జ్యోతి):-** పారిశుద్ధ్య కార్మికుల మూడు నెలల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని,20 నెలల పిఎఫ్ సొమ్మును కూడా తక్షణమే కార్మికుల ఖాతాలో జమ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రములోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం ఏడవరోజుకు చేరుకుంది.ఈ నిరసన కార్యక్రమానికి సోమవారం సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని,అలాగే 20 నెలల పిఎఫ్ బకాయి సొమ్మును కూడా కార్మికుల ఖాతాల్లో జమ చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ మండల సమితి కార్యదర్శి చోడెం దుర్గ మాట్లాడుతూ రాజకీయ నాయకుల జీతాలు ఆగట్లేదు గాని కార్మికుల జీతాలు ఎందుకు ఆగుతున్నాయని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఒక్కరోజు శుభ్రం చేయపోతేనే ఆసుపత్రుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంటుందని అలాంటిది ఏడు రోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోక పోవడం చాలా దారుణమని ఆమె అన్నారు.కార్మికులను చిన్న చూపు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆమ అన్నారు.ఇదే నిరసన కార్యక్రమం కొనసాగితే ఆసుపత్రులు శుభ్రం లేక రోగులకు ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని,దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బేతి కిషోర్,జాలపర్తి కృష్ణ ,ముప్పిడి సుందరమ్మ,మర్రి సత్యవతి,కడియం లక్ష్మ, మంచాల సుజాత,సంధి ధర్మరాజు,పసుపులేటి వెంకటేశ్వరరావు,సిహెచ్ చినబాబులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పట్ల శ్రామికులకు అవగాహన గ్రామసభ..



**కంబదూరు జనవరి: 5(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కం బదూరు మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యా లయం నందు , గ్రామ సర్పంచ్ పద్మావతమ్మ అధ్యక్షతన, జెడ్పీ సీఈవో శివశంకర్ సమక్షంలో ఉపాధి హామీ పథకం పట్ల శ్రామికులకు సోమవారం అవగాహన కల్పించారు. ఇటీవల ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ,విధివిధానాలు గురించి శ్రామికులకు, ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ అవగాహన గ్రామ సభ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ, ఏ పీ ఓ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఇతరత్రా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సీఐ లింగప్ప ఆధ్వర్యంలో ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు



**బద్వేల్ జనవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు శ్రీనివాస ఐ హాస్పిటల్ నందు డాక్టర్ నాగరాజు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లింగప్ప మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని,అతివేగం, మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు.డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడకాన్ని పూర్తిగా నివారించాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి ఒక్కరు పాటించినప్పుడే రహదారి ప్రమాదాలు నివారించవచ్చున్నారు. ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు.

# లబ్ధిదారుల నిధులపై ఏపీజీబీ బ్యాంకు నిర్లక్ష్యం తగదు ఎడవల్లి భాస్కరరావు



**కూనవరం,జనవరి 05 (ప్రజాజ్యోతి):**కూనవరం మేజర్ గ్రామపం చాయతీ పరిధిలోని సుమారు 150 మంది లబ్ధిదారులకు సంబంధించిన స్ట్రక్చర్ వేల్యూ నిధులు ఏపీజీబీ బ్యాంకులో జమ కాకపోవడంపై టిడిపి కూనవరం మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిధుల కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా సిబ్బంది నుండి సరైన స్పందన రావడం లేదని బాధితులు సోమవారం ఆయనను కలిసి తమ ఆవేదనను వివరించారు. బాధితుల విన్నపంపై వెంటనే స్పందించిన భాస్కరరావు.. లబ్ధిదారుల పేర్లు, ఖాతా నెంబర్లు,ఆధార్ వివరాలతో కూడిన దరఖాస్తును రూపొందించి నేరుగా ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్‌ను కలిశారు. అయితే, తమ వద్ద ఎలాంటి సమస్య లేదని మేనేజర్ సమాధానం ఇవ్వడంతో, భాస్కరరావు అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రీజినల్ మేనేజర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని,లేనిపక్షంలో మంగళవారం చింతూరు ఐటీడీఏ పీఓకు బ్యాంకు పనితీరుపై రాతపూర్వక ఫిర్యాదు చేస్తామని అన్నారు.లబ్ధిదారులకు భరోసాఅనంతరం ఆయన మాట్లాడుతూ..cపోలవరం ప్యాకేజీ నిధులు అందరికీ అందే వరకు టిడిపి అండగా ఉంటుంది.ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదు. బాధితుల పక్షన పోరాడి నిధులు మంజూరయ్యేలా చూస్తాంcఅని భరోసా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు చెలికాని ఉమామహేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు,యడ్ల రాంబాబు, యడ్ల వెంకటేష్,నసుపల్లి వెంకటేశ్వర్లు,గొట్టాల రామకృష్ణ, జగన్నాధం దుర్గారావు,లక్ష్మ జోగమ్మ,వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# హర హర నామ స్మరణలతో మార్మోగిన చేనేత పురి

-కన్నుల పండుగగా శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం..

--వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల హెూమం...

--వేలాది భక్త సంద్రంలో కదిలిన మహా రథోత్సవం..

--డీ ఎస్పీ భార్గవి పర్యవేక్షణలో బారీ పోలీస్ బందోబస్త్..





ఎమ్మిగనూరు,జనవరి 05 (ప్రజా జ్యోతి):**పట్టణంలో శ్రీ శ్రీ** నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా హార హార నామ స్మరణలతో మార్మోగింది.తేరు బజారులో రథశాల నుంచి తేరు బజారు చివరనున్న బసవేశ్వర స్వామి ఆలయం వరకు రథన్ని కొంత లాగి,తిరిగి యథస్థానానికి, తీసుకొచ్చారు.రథోత్సవాన్ని తిలకించేందుకు లక్షలాది పైగా భక్తులు తరలివచ్చారు.ఐదు రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాలే కాకుండా,కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు నుంచి కూడా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఏటా పుష్యమాసంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తూ,వరుడు పరమేశ్వరుడి పక్షన బండ కుటుంబీకుల ం,వధువు పార్వతీదేవి పక్షన గడిగె కుటుంబీకుల ం,పెళ్లి పెద్దగా మాచాని కుటుంబీకులువ్యవహరిస్తారు.వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల దంపతులు హెూమం చేస్తూ ఉత్సవ మూర్థులను దేవుణ్ణి మరియు శివపార్వతి దేవిని తీసుకువస్తారు. మరియు ఉరేగింపు కోసం శివుడు పార్వతి దేవిని రథంలో ఉంచి కళ్యాణం చేస్తారు.ఈ జాతర 30 రోజు ల పాటు బ్రహ్మోత్సవంగా జరుపుకుంటారు.ప్రతి సంవత్సరం పుష్యమాసంలో ఈ జాతర అంగరంగ వైభవంగా జరగ`నుంది.శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మ కర్త మాచాని నాగరాజు,మాచాని నీలీ మురళీధర్,వంశస్థులు మాచాని శివశంకర్, ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ జాతర మహెూత్సవం ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.ఈ జాతర మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి,టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్,మాజీ టిడిపి జిల్లా అధ్యక్షలు తిక్కారెడ్డి,నియోజకవర్గ వైసిపి సమన్వ యకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి,వైసీపీ జిల్లా సమన్వయకర్త బుట్ట రేణుక,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కేఆర్ మురహర రెడ్డి,వైసీపీ యువ నాయకులు బుట్టా ప్రతుల్,వైసిపి నాయకులు రుద్ర గౌడ్, మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి,వైసిపి నాయకులు ధరిణిధర్ రెడ్డి,అధికారులు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎండోమెంట్ అధికారి ఈ ఓ రాంప్రసాద్, పోలీస్ శాఖ,వివిధ రాజకీయ పార్టీ నాయకులు, భక్తులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు రెవెన్యూ క్లినిక్ ప్రారంభం చేసిన బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్



**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రజల సమస్యలు అడిగి వివరణ కోరి తక్షణమే మైదుకూరు తాసిల్దార్ రాజసింహ నరేంద్రకు తెలియజేశారు మైదుకూరు సర్వేయర్లు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది, డివిజన్ సర్వేయర్ ఈ రెవెన్యూ క్లినిక్ అందరూ హాజరై ప్రజలు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన రైతులను అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజల సమస్యల కోసం మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి హాజరు కావడం జరిగింది. ప్రజా సమస్యలు వినతి పత్రాలు ఇచ్చిన మైదుకూరు మండలంలో చాలా కాలం నుంచి వున్న ప్రజా సమస్యలు తీర్చాలని ఆయన ఆర్డిఓ, తహశీల్దార్ ను విజ్ఞప్తి చేసి పల్లె వీఆర్వోలు అందరికీ ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ సమస్యలు కలిగిన ప్రతి రైతు పాల్గొనడం విశేషం.

# అధికారం చేపట్టిన వెంటనే రైతుల భూ హక్కులను హరించే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశాం

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్పష్టం చేశారు.

**ఉదయగిరి జనవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** "మీ భూమి ఉ మీ హక్కు" నినాదంతో సోమవారం ఉదయగిరి మండలం ఆర్లపడియ గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రాజముద్ర, క్యూ.ఆర్ కోడ్‌తో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు.గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు చెల్లని నోట్లతో సమానమని, విలువ లేనివని ఎమ్మెల్యే కాకర్ల విమర్శించారు. తమ ప్రభుత్వం జారీ చేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు రిజర్వ్ బ్యాంక్ జారీ చేసే కరెన్సీ నోట్ల వలె చట్టబద్ధ విలువ, భద్రత కలిగినవని తెలిపారు. ప్రభుత్వ రాజముద్ర తో జారీ చేసిన పాస్ పుస్తకాల్లోని క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూ యజమానికి సంబంధించిన పూర్తి వివరాలు వెంటనే కనిపిస్తాయని వివరించారు.రైతుల భూ హక్కులకు చట్టబద్ధ భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, 2026 డిసెంబర్ నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను పూర్తిగా ప్రక్షళన చేసి రైతన్నలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతను కాపాడుదాం...



**చాగలమర్రి రూరల్ జనవరి 5( ప్రజా జ్యోతి ) :** గ్రామాలను పరిశుభ్రంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలు నిర్వహిస్తోందని జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఎంపీడిఓ తారేకశ్వరి తెలియజేసారు. స్థానిక పాత గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా మార్చడమే స్వచ్ఛ సంక్రాంతి ముఖ్య ఉద్ధేశమన్నారు. అనంతరం ప్రజలు రోడ్లపై చెత్తను వేయకుండా ఇంటింటికి అందజేసిన చెత్త డబ్బాలు వాడటం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,వార్డు సభ్యులు మౌళాలి,పంచాయతీ కార్యాలయ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకుంటే చర్యలు



**చాగలమర్రి రూరల్ జనవరి 5 ( ప్రజా జ్యోతి ) :** సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి హెచ్చరించారు. సోమవారం మండలంలోని గొడెగనూరు సచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా త్వరితగతిన పరిష్కరించా లన్నారు. సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది అటెండన్స్ తప్పని సరిగా వేయాలని,ఎక్కడికైన విధుల నిమిత్తం వెళ్ళేటప్పుడు మూవ్‌మెంట్ రిజిష్టర్‌లో వెళ్ళిన సమయం,తిరిగి వచ్చిన సమయం ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై.మహేష్ కుమార్ ను సన్మానించిన వైసీపీ పార్టీ నాయకులు.




**కళ్యాణదుర్గం : జనవరి 5,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందుర్పి మండలం స్థానిక పోలీసు స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ గారిని సోమవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మర్యాద పూర్వకంగా కలసి,పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై మహేష్ కుమార్ ను,ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని.అసాంఘిక కార్యక్రమాలు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మండల అధ్యక్షులు మండల ఎంపీపీ కమల నాగరాజు,వైస్ ఎంపీపీ బీమా రెడ్డి,ఎనుమల దొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్,ంచంపల్లి సర్పంచ్ గంగాధర్, అపిలేపల్లి సర్పంచ్ అతావుల్లా,కుందిర్పి మండల సర్పంచ్ మారుతేశ్వరి రామమూర్తి,మహంత పురం సర్పంచ్ జగన్ వీరు నూతన ఎస్ఐ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్ళారు.ఈ కార్యక్రమం రాష్ట్ర పబ్లిసిటీ వింగ్,కార్యదర్శి,తెనగాళ్ల లింగప్ప,రైతు విభాగం అధ్యక్షులు,యాళం మంజునాథ్ ,ఐటీ వింగ్ అధ్యక్షులు మర్రిస్వామి,మాజీ సర్పంచ్,తిప్పేస్వామి,నా యకులు,రొడ్డయ్య, పాల్గొన్నారు.

# గుడిబండలో ఉపాధి హామీపై అవగాహన గ్రామసభ




## కూలీలకు 125 రోజుల ఉపాధి పనులు ఉ ఏపీవో జగదీష్

**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 5:** గుడిబండ మండలంలోని మేజర్ పంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పథకంపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలకు పథకం యొక్క ముఖ్యాంశాలు, లబ్ధిదారు లకు లభించే అవకాశాలు గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఏపీవో జగదీష్ మాట్లాడుతూ, cప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల ఉపాధి హామీ పనిది నాలు కల్పించనున్నాం. ప్రతి అర్హ కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలిc అని తెలిపారు. అలాగే, 125 రోజుల పనిదినాలపై రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎంపీడీవో కేశవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజునాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమినేతలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# శివపురం వెంకటేశ్వర్లు సహకారంతో ఉన్ని దుప్పట్లు పంపిణీ



**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సూరత్ లో నివాసం ఉంటున్న శివ పురం వెంకటేశ్వర్లు ధర్మపత్ని మ ంజుశ్రీ కుటుంబం సహకారంతో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి రోటరీ కంటి ఆసుపత్రి కసెట్టి స్కూల్ ఉపాధ్యా యులు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీకృష్ణ ల ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గం చాపాడు లోని శ్రీ కాశి నాయన వృద్ధాశ్రమములోని వృద్ధులకు చలి తీవ్రత నుండి ఉపశమనం పొంది ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు 20 ఉన్ని దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి కమలాపురం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ సూరత్ లో నివాసం ఉంటూ ప్రొద్దుటూరుకు చెందిన శివపురం వెంకటేశ్వర్లు దుప్పట్లు పంపిణీ సేవలో మమ్ములను భాగస్వాములు చేసినందుకు ఆనందంగా ఉందని మాతృ సమానులు పితృ సమానులైన మీకు ఈ రకమైన సేవ చేసే భాగ్యం మాకు కలిగినందుకు సంతోషిస్తూ శివపురం కుటుంబీకులకు సిరిపురి వరాల వేల్పు వాసవాంబ భవ్య ఆశీస్సులు సదా కలగాలని కోరుకుంటూ రోటరీ ద్వారా మరిన్ని సేవలు సమాజానికి అందజేసే దిశగా ప్రయత్నిస్తామని రోటరీని సమాజానికి దగ్గర చేస్తూ సమాజాన్ని రోటరీకి పరిచయం చేసే కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమలాపురం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి వైస్ ప్రెసిడెంట్ జి శ్రీధర్ శర్మ ట్రెజరర్ దొంతు బాలాజీ ఫాస్ట్ ప్రెసిడెంట్ గుర్రం రామకృష్ణ వృద్ధాశ్రమం నిర్వాహకులు పుల్లయ్య స్వామి వృద్ధులు పాల్గొన్నారు.

# ఆర్డిటి కాలనీలో తెగిపడిన విద్యుత్ తీగలు ఉ ప్రజల ప్రాణాలకు ముప్పు, స్పందించని అధికారులు



## ప్రజల ప్రాణాలతో చెలగాటం విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం

**గుడిబండ,( ప్రజా జ్యోతి) జనవరి 5:** గుడిబండ మండల కేంద్రంలోని ఆర్డిటి కాలనీలో ఇటీవల విద్యుత్ తీగలు తెగిపడిన ఘటన స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఈ తీగలు రహదారి పైనే పడిపోవడం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రమాదాన్ని ఎదుర్కొం టున్నారు. అయినప్పటికీ, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోంది.ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు స్పందించకపోవడం బాధాకరమని స్థానికులు వాపోతున్నారు. cప్రాణాలకు ముప్పు ఏర్పడేంత ప్రమాదకరంగా తీగలు వేలాడుతున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదు,c అని ఒక నివాసి తుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు అధికారుల తక్షణ స్పందనను కోరుతూ, తగిన చర్యలు తీసుకోవాలని,మరింత ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాపట్ల తాసిల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం



**బాపట్ల జనవరి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా ఐఏఎస్ ఆదేశాల మేరకు బాపట్ల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పిజిఆర్ఎస్) నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రెవెన్యూ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, ప్రజల సమస్యల అర్జీలు తాసిల్దార్ సలీమా స్వీకరించారు ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్కులు, భూమి హక్కుల నమోదు, రెవెన్యూ రికార్డుల సవరణ వంటి పలు అంశాలపై అర్జీలు అందాయి.అర్జీలను స్వీకరించిన తాసిల్దార్ సలీమా ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కారం చూపుతామని అర్జీదారులకు భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. వీఆర్వోలు సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు.

## ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి!



**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నకు అధిక ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్నదని, సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం తగదని ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టరు డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు వారి తో పాటు డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడువివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికా రులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంప కుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలిం చాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్క రించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరి ంచేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాల న్నారు.. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడా లన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.

1) తొండూరు మండలం బక్కాయపల్లె కు చెందిన గంగిరెడ్డి నాకు తొండూరు మండలంలోని సర్వే నెంబర్ 1044/1లో 1-43 సెంట్లు ఉండగా ఇప్పుడు మళ్ళీ సర్వే చేయగా 0.73 సెంట్లు మాత్రమే వచ్చుచున్నదని రీ సర్వే చేయ వలసిందిగా కోరుతూ అర్జీని సమర్పించారు.

2) వీరపునాయినిపల్లె మండలం పెద్దయ్యగారిపల్లె గ్రామానికి చెందిన సుంకర గణేష్ బాబు నా కుమారుడు పుట్టుక తోనే అంగవైకల్యం తో పుట్టాడని, రిమ్స్ వారు 93% శాతం వికలత్వం ఉన్నదని నిర్ధారించారని,నా కుమారుడు కు పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీని సమర్పించారు.

3)పులివెందుల మండలం నాగరిగుట్ట కు చెందిన షేక్ అర్ఫానా నా కూతురుకు పుట్టుకతో మూగ, చెవుడు అని ఆపరేషన్ చేయించినా ప్రయోజనం లేదని పింఛన్ మంజూరు చేయుదురని కోరుతూ అర్జీని సమర్పించారు

4) కడప నగరానికి చెందిన ఎం. జాహ్నవి తన కుల ధ్రువీకరణ పత్రంలో పుట్టిన తేదీ తప్పుగా ఉన్నదని సరిగా దృవికరించాలని అర్జీని సమర్పించారు.

5) ప్రొద్దుటూరు కు చెందిన మహమ్మద్ అరిఫ్ వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళమ్మ,డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మ ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్లు వెంకటపతి, శిరీష,మరియు ఎస్.ఎస్.ఏ.పిఓ. ప్రేమంత్ కుమార్, మెప్మా పిడి కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభను తిరస్కరించిన తోలాపి గ్రామస్తులు

- మరలా రీ సర్వే సమగ్రవంతంగా చేపట్టాలని డిమాండ్
- గత రీ సర్వే లో లోపాలు ఉండటంతో ఇబ్బందులకు గురి అవుతున్నామంటూ వెల్లడి
- అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిశరించాలి
- పూర్తిస్థాయిలో రీ సర్వే చేపట్టాకే పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకుంటాం




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేం కు పొందూరు మండలం లో 29 పంచాయతీలలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు దిగ్విజయంగా నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా మండలం తోలాపి గ్రామంలో నిర్వహి ంచిన గ్రామసభలో కేంద్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పథకం స్తానంలో ప్రవేశపెట్టిన వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ యోజన పథకం పై గ్రామసభ సక్రమంగా జరిగినప్పటికీ పట్టాదారు పాసు పుస్తకాల విష యంలో గ్రామస్తులు గ్రామసభను తిరస్కరించారు. గతంలో రీ సర్వే లో లోపాలు ఉండటంతో గత రెండు సం వత్సరాలుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ,మరలా పూర్తిస్థాయిలో రీ సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ వన్ బీ లు ,పట్టాదారు పాస్ పుస్తకాలు ఏవీ సరిగ్గా లేవని ఉన్నత అధికారులు జోక్యం చేసుకుని తమ సమస్యను పరిష్కరించిన యెడల ప్రభుత్వం అందించే పట్టాదారు పుస్తకాలను తీసుకుంటామని తెలిపారు. సర్పంచ్ పప్పల శ్రీనివా స రావు , వైస్ స ర్పంచ్ పప్పల శ్రీనివా స రావు , ఎంపీటీసీ పప్పల కల్యాణి ,పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ దుంపల సత్యం, మాజీ ఎంపీటీసీలు ప ప్పల అప్పలనా యుడు , పొన్నాడ రామకృష్ణ ,మాజీ సర్పంచ్ పొన్నాడ రామారావు ,ఆర్. ఐ ప్రశాంతి ,పం చాయతీ కార్య దర్శి జనార్ధన్ ,విఆర్వో ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవనోపాధి అవకాశాలను మెరుగు పరచడమే ప్రధాన లక్ష్యం

- వేతనదారులకు ప్రయోజనకరంగా వి.బి.జి.ఆర్. ఏ.ఎం
- 100 రోజుల పనిని 125 రోజులకు పొడిగింపు
- ఈ చట్టం అభివృద్ధి ,సాధికారిత ,సమన్వయం , జీవనోపాధిలకు పునాది
- డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన వికసిత్ భారత్ రోజ్ గార్ మరియు అజీవికా మిషన్ ( వి.బి.జి.ఆర్. ఏ.ఎం ) జీవన ఉపాధులను మెరుగు పరచడమే లక్ష్యంగా రూపొందించడం జరిగిందని డిప్యూటీ ఎంపిడిఓ ( జి.ఎస్. డబల్యూ.ఎస్ )దుంపల అప్పన్న అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో మేజర్ పంచాయతీ ఆవరణంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుంపల అప్పన్న ప్రత్యేక అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా దుంపల అప్పన్న వికసిత్ భారత్ ఉ రోజ్ గార్ మరియు ఆజీవికా మిషన్ నూతన చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రామికుల ఉపాధి కోసం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలకు ప్రాధాన్యతతో పాటు, సామాజిక మరియు ఆర్థిక సాధికారితను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని భారత ప్రభుత్వం ఆమోదించిందన్నారు ఈ చట్టం ఏప్రిల్, 2026 అమలు కానుందన్నారు. నీటి భద్రత, సంరక్షణ సంబందించిన పనులు, గ్రామీణ మౌళిక వసతుల అభివృద్ధి పనులు , జీవనోపాధి మెరుగుదల పనులు , వాతావరణ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు ఈ నాలుగు ప్రధాన విభాగాలు ఈ చట్టంలో ఉన్నాయన్నారు. అభివృద్ధి, సాధికారిత, సమన్వయం, స్థిర జీవనోపాదులకు పునాది వేస్తాయని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం ఉపాధి శ్రామికులుకు 100 రోజులు మాత్రమే వేతనం వచ్చేదని,ఈ వి.బి.జి.ఆర్. ఏ .ఏం చట్టం, 2025 పూర్తిగా అమలులోకి వచ్చిన తర్వాత, లబ్దిదారులు 125 రోజులు ఉపాధితో పాటు పెరిగిన వేతన రేట్ల ప్రయోజనం పొందుతారన్నారు. వీటితోపాటు సంవత్సరంలో 60 రోజులు వ్యవసాయ విరామం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పనులు పూర్తియ్యేంత వరకు కొనసాగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి పొందూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన రావు, ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాస రావు,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, దండా రవికుమార్, కాలెపు శ్రీనివాస రావు, అనెం పాపారావు, అనకాపల్లి సూరిబాబు ,ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద రావు, వార్డ్ మెంబర్ దండా మురళి,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధి శ్రామికులు, మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మహిళలు ఎస్సీ/ఎస్టీ బలహీన వర్గాల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ దిశగా గ్రామ సభలు.

- వికసిత్ భారత్ - జి రామ్ జి కార్యక్రమానికి గ్రామ స్థాయిలో విస్తృత స్పందన.
- 125 రోజులు ఉ నిరుద్యోగ యువతకు ఉపాధి హామీపై అవగాహన.
- గ్రామ సభల ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీల ప్రణాళికలు.
- సామాజిక న్యాయం,ఆర్థిక సాధికారతపై దృష్టి.
- ప్రజలతో నేరుగా అనుసంధానమైన పాలన విధానం.
- ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామస్తులకు స్పష్టత.




**కళ్యాణదుర్గం : జనవరి 5,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** బ్రహ్మసముద్రం మం డలం సంతే కొండాపురం గ్రామంలో వికసిత్ భారత్ ఉ జి రామ్ జి (125 రోజులు) కార్యక్ర మంలో భాగంగా గ్రామ సభను గ్రామ సర్పంచ్ వనిత మల్లికా ర్జున ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది.ఈ గ్రామ సభలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు,గ్రామ పంచాయతీ అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై విస్తృతంగా చర్చించారు.కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మరియు మార్కెట్ యార్డ్ చైర్మెన్ లక్ష్మదేవి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మాట్లాడు తూ,గ్రామాలను వికసిత దిశగా తీస్కుళ్లాలంటే ప్రతి గ్రామస్థుడు బాధ్యతగా భాగస్వామిగా మారాలని,కేంద్రఉరాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిసా ్థయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.గ్రామాభివృ ద్ధికి ప్రజాప్రతిని ధులు, అధికారులు,ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ గ్రామ సభలో ఎంపీడీవో రంగనాయకులు,సింగల్ విండో అధ్యక్షులు అం ఓబులేష్,జడ్పిటిసి ప్రభావతి,మార్కెట్ డైరెక్టర్ విరుపాక్ష,డీలర్లు నల్లమల,సీనప్ప,చనమల్ల,శ్రీరాములు,ఇంచార్జ్ ఎర్రి స్వామి,నాగరాజు, ఆనిమే టర్స్,గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెళ్లి కానుక అందచేసిన మన ఫౌండేషన్ అధినేత మన్నేటి..



**ఉదయగిరి జనవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి నియోజకవర్గము ఉదయగిరి మండలం వెంగళరావునగర్ పంచాయతీ గ్రామంనందు పేదల,బడుగు బలహీన వర్గాల పాలిట ఆశాజ్యోతి, దానశీలి,మన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు మన ఫౌండేషన్ ఛైర్మన్ గౌరవనీయులు శ్రీ మన్నేటి వెంకటరెడ్డి గారు షేక్ మస్తాబి గారి కుమార్తె వివాహం సందర్భంగా వారి కుటుంబానికి 10,000/ఉఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో మన సుబ్బరామయ్య, కాలేషా,ఉ ప్రసాద్, వరప్రసాద్ మరియు మన ఫౌండేషన్ సభ్యులు పాల్గొనటం జరిగింది.

# విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

- గత వైకాపా పాలనలో విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజల ఇక్కట్లు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు
- ఆర్థిక సంక్షభం ఉన్నప్పటికీ ప్రజా సంక్షమమే ధ్యేయంగా కూటమి చర్యలు
- ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**దేశంలో తొలిసారి విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణా రావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధి లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న నాయ కుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల భారాన్ని ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో 4498 కోట్ల ట్రూఅప్ చార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు. అంతేకాకుండా ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించింది కూటమి ప్రభుత్వమే అని కొనియాడారు.. గడిచిన ఐదేళ్లలో జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనే కష్టాలు ఎదుర్కొన్నారని,ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటివి ఎదుర్కొన్నారన్నారు. 2019లో చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు.అటువంటిది జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రజల సంక్షమం కోసం గాడిలో పెట్టిందని పేర్కొన్నారు. నారా చంద్ర బాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . డివిజన్ నాయకులు కబీర్,తిరుపతి,ఇమ్మనుయేల్, రాజు ,పాండు, మహిళలు శృతి,లీల,ఈశ్వరి, సరోజిని, సాయి,రేణుక,అచ్చేయమ్మా పాల్గొన్నారు.

# చింతకుంట గ్రామంలో వరి పంటలో పంట కోత ప్రయోగం

దిగుబడుల అంచనాలు వేసేందుకే పంటకోత ప్రయోగాలు

పంట కోత ప్రయోగాన్ని పరిశీలించిన పర్యవేక్షణాధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**జనవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో వరి పంటలో పంట కోత ప్రయోగాన్ని పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మరియు పర్యవేక్షణ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన వరి పంటలో ఎంపిక కాబడిన ప్లాట్ లల్లో 5లి5మీటర్ల దూరంలో పంట కోత ప్రయోగంను ప్రాథమిక కార్యకర్త సుధాకర్ ఆధ్వర్యంలో ప్రయోగం నిర్వహించినట్లు తెలిపారు.ఇందులో భాగంగానే గ్రామంలోని రైతు వంగల ఎల్లారెడ్డి రైతు పొలంలో 5లి5 మీటర్ల దూరంలో ప్రయోగం చేయగా 9.950 కిలోలు దిగుబడి వచ్చింది అని తెలిపారు.సరాసరి ఎకరానికి 22 బస్తాలు దిగుబడి వస్తుంది అన్నారు.అలాగే పంజ గాళ్ల శ్రీదేవి అనే రైతు పొలంలో 5లి5 మీటర్ల దూరంలో పంట కోత ప్రయోగము చేయగా 11.250కిలోల దిగుబడి వచ్చింది అన్నారు.సరాసరి ఎకరానికి 24 బస్తాలు దిగుబడి వస్తుంది అన్నారు.ప్రతి సంవత్సరం పంట కోత ప్రయోగాలను ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ,ఇచ్చిన రాండం నెంబర్ల ప్రకారం ,ప్లాట్స్ ను ఎంపిక చేసి ,ప్రయోగాలను నిర్వహిస్తారని తెలిపారు.పంట కోత ప్రయోగాలు చేయడం వలన ప్లాట్ లో దిగుబడి ఎంత మేరకు వచ్చింది, గ్రామంలో దిగుబడులు ఏ మేరకు ఉన్నాయి, మండలం లో, డివిజన్ లో,జిల్లా స్థాయిలో ఏ మేరకు దిగుబడులు వస్తున్నాయి అనే విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది అన్నారు.రాష్ట్ర స్థాయిలో దిగుబడులు అంచనా వేసి కావాల్సిన ఆహార ధాన్యాల ఉత్పత్తులు సరిపడా ఉన్నాయా లేదా లేకపోతే దిగుమతి చేసుకోవడం, ఎక్కువ ఉన్నట్లయితే ఎగుమతి చేయడం మొదలగు అంశాలను ఈ ప్రయోగాల ద్వారా అంచనా వేసి ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదికలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, వి ఏ ఏ సి.సుధాకర్ గ్రామ నౌకర్ ఓబులేసు, పాల్గొన్నారు.

# ఉపాధి కల్పించడమే ధ్యేయంగా వి.బి.జిఆర్. ఎం.జి

- టి. ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షలు గాడు నారాయణ రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రజలకు ఉపాధి కల్పించడమే వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ లక్ష్యమని టి.ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షలు గాడు నారాయణ రావు అన్నారు. పొందూరు మండలం కేశవదాసుపురం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు.ప్రజలకు ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకం పేరు వాటి యొక్క విధివిధానాలు ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు గతంలో ఉన్నటువంటి వంద రోజులు పని దినాలకు బదులుగా 125 రోజులు దపని దినాలు ఈ పథకం ద్వారా కల్పించడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పనిని నిర్దేశించిన సమయంలో గుర్తించి గ్రామసభలు ఆమోదం పొంది పని ప్రారంభించాలన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో నిధులు వారి యొక్క అకౌంట్లో జమ చేయడానికి కృషి చేయాలని సంబంధిత ఏపిఓ , టెక్నికల్ అసిస్టెంట్ లను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులకు మేలు చేసే కార్యక్రమాలు అలాగే ప్రజలకు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం వాటా రాష్ట్ర ప్రభుత్వం వాటా విధివిధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్ రావు ,సర్పంచ్ శంకర్రావు , ఫీల్డ్అసిస్టెంట్ నాగరాజు , గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు మెట్లు పాల్గొన్నారు.

# పండుగల సందర్భంగా గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



## ఎస్సై పి, నవీన్ కుమార్

**వేలేరుపాడు:05 జనవరివేలేరుపాడ ం:ప్రజా జ్యోతి రిపోర్టర్ (శివరామ్):** ఏలూరు జిల్లా ఎస్ పి కే. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాను సారం, డి ఎస్ పి ఎం. వెంకటేశ్వరరావు సూచనలతో సి ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో మండలం లో ఎవరైనా కోడిపందాలు కానీ, పేకాట కానీ గుండాట లాంటి చెడు ఆటలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకో బడును అని మండల స్థానిక ఎస్ ఐ పి. నవీన్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం రుద్రం కోట గ్రామమునకు విచ్చేసి యువత చెడు మార్గాలకు వెళ్ళకూడదు అని, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని, తద్వారా మీ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. గంజాయి , డ్రగ్స్ కు దూరంగా ఉండాలని దానిని వాడటం వలన మనిషి ఒక సైకో లాగా తయారు అవుతాడు అని, గంజాయి ఎవరయినా అమ్మిన, సేవించిన మాకు తెలియచేయాలన్నారు అని తెలిపారు. అలాకాకుండా తెలిసి కూడా నాకు ఎందుకులే అని ఊరుకుంటే దాని ప్రభావం అంతా వ్యాపించి అందరకు ప్రమాదం వచ్చె అవకాశం ఉంటుంది అని అన్నారు. అందుకనే ఈ రానున్న సంక్రాంతి పండుగకు యువత చెడు మార్గాల వైపు మళ్లకుండా ఈ నెల అనగా జనవరి 9,10 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్ కు వాలీబాల్ ఆడే యువత ఉంటే ముందుకు వచ్చి తమ సిబ్బంది వద్ద వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతీ గ్రామా పంచాయతీకి రెండు టీమ్ ల చొప్పున తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , యువకులు పాల్గోన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు



**బద్వేలు, జనవరి 05 (ప్రజా జ్యోతి న్యూస్):** అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీ ఆదివారం బద్వేలు బాలుర హై స్కూల్ నందు. బద్వేలు అఖిలభారత రెడ్డి సంఘం బద్వేలు వారు నిర్వహించే ముగ్గుల పోటీలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాలకు చెందిన మహిళలు కుల మతాలకు అతీతంగా పాల్గొనవచ్చునని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తెలిపారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు వారి పేరు ఊరు 100/-రూ,, రుసుం చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని అదేవిధంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడే విధంగా ముగ్గులు వేయవలెనని , ఈ ముగ్గులను న్యాయ నిర్ణీతలు పరిశీలించి విజేతలైన ముగ్గురికి మహిళలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు, మిగిలిన మహిళలకు ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా ముగ్గుల పోటీ లలో పాల్గొనే మహిళలు చుక్కల ముగ్గులు మాత్రమే వేయవలెనని వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని పడుతుందని వారికి 1గం,, సమయం మాత్రం కలదని ముగ్గుల పోటీలలో పాల్గొనే వారు రంగులు, ముగ్గు పిండి, ఇతర వస్తువులు వారి వెంట తెచ్చుకోవాలని అదే విధంగా జనవరి 10 తేదీ లోపల ఈ ఫోన్ నెంబర్ కు 7013244794 ఫోన్ చేసి మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న వారు మాత్రమే ముగ్గుల పోటీలలో పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షరాలు తుమ్మలూరు సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచుపల్లి వెంకట కృష్ణారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షుడు బిజి వేముల రమణారెడ్డి, నారాయణమ్మ, పాల్గొన్నారు.

# మాచవరంలో నూతన ప్రార్థన మందిరం ప్రారంభోత్సవం



**అంబాజీపేట ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామంలో పాస్టర్ సంఘ కాపరి దైవ సహాయం ఆధ్వర్యంలో నూతన ఎఎపి పెంతే కోస్తు ప్రార్థన మందిరం పాస్టర్ రెవ . రాజారత్నం మరియు పాస్టర్ కే ఏసురత్నం, వి రత్నరాజు, ఆదంరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి పలువురు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాచవరం గ్రామ సర్పంచ్ నాగాభత్తుల శాంతకుమారి సుబ్బారావు మరియు గ్రామ పెద్దలు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



**మదనపల్లె జనవరి 5 ప్రజా జ్యోతి :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నూతన సంవత్సర క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విద్యుత్, ఎరువులు, విత్తనాల ధరలు పెరగడం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధంగా అమలు చేయాలని, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వెంటనే స్పందించకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సీపీఐ మదనపల్లి మండల కార్యదర్శి రెడ్డి శేఖర్, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# జంబులబండలో పేకాట రాయిడ్ తొమ్మిది మంది అరెస్టు

పేకాట రాయిడ్: రూ. 12,550 నగదు, 8 బైకులు, 52 పేకముక్కలు స్వాధీనం

**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 5:** గుడిబండ:మడకశిర రూరల్ సర్కిల్ పోలీస్ అధికారి ఏ. రాజ్ కుమార్ ఆదేశాల మేరకు, గుడిబండ పోలీస్ స్టేషన్‌కు చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఏఎన్వీ. రమణ , సిబ్బందితో కలిసి ఈ రోజు మధ్యాహ్నం జంబులబండ గ్రామం మరియు పంచాయతీ శివారులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో బహిరంగ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు డబ్బును పణంగా పెట్టి “లోపల - బయట” అనే పేకాట ఆట ఆడుతున్నట్లు గుర్తించి, వారిపై రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జంబులబండ గ్రామానికి చెందిన తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి మొత్తం పన్నెండు వేల ఐదు వందల రూపాయల నగదు, ఎనిమిది మోటార్ సైకిళ్లు మరియు యాభై రెండు పేక ముక్కలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. పట్టుబడిన వారిపై గుడిబండ పోలీస్ స్టేషన్‌లో ఆంధ్రప్రదేశ్ గ్యాంబ్లింగ్ చట్టం సెక్షన్ తొమ్మిది(ఒకటి) ప్రకారం కేసు నమోదు చేశారు.పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని,చర్యలు కొనసాగుతాయని పోలీస్ అధికారులు తెలిపారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా మళ్లీ ఎన్నిక జరపాలి

..మాజీ ఎంపీ రంగయ్య.

బొమ్మనహల్ ఎంపిపి ఎన్నిక రద్దు చేయాలి.

కలెక్టరేట్ లోని డిఆర్ఓ కి వినతి.





**రాయదుర్గం ప్రతినిధి మంజునాథ్ : జనవరి 5,(ప్రజా జ్యోతి).** రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ అరాచకాలు పరాకాష్టకు చేరాయని,ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ జరిగిన ఈ ఎన్నికను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేస్తూ మీడియాకు తెలిపారు.ఈ క్రమంలో సోమవారం జరిగిన ఎంపీపీ ఎన్నికల ప్రక్రియలో స్థానిక రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తన అధికార బలంతో ఎంపిటిసి లను భయభ్రాంతులకు గురిచేశారని మాజీ ఎంపీ రంగయ్య మండిపడ్డారు.ఈ మేరకు అనంతపురం కలెక్టరేట్ లోని డిఆర్ఓ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ,16 మంది ఎంపిటిసి సభ్యులలో 15 మంది వైసీపీ పార్టీకి చెందిన వారే ఉన్నప్పటికీ,అక్రమంగా గెలవాలని ఎమ్మెల్యే కుట్రలు పన్నారని,ఉంతకల్లు ఎంపిటిసి వనజక్కని ఎమ్మెల్యే స్వయంగా పిలిపించి,అనధికార వ్యక్తులతో కలిసి బెదిరించడం అత్యంత హేయం అని అన్నారు.ఇక మరో ఎంపిటిసి హనుమేష్‌ను పోలీసుల సాయంతో గదిలోకి తీసుల్లి,అక్కడ కరెన్సీ కట్టలు ముందు పెట్టి ప్రలోభపెట్టారని తెలుపుతూ,పోలీసుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఎన్నికల హాల్‌లో రక్షణ కల్పించాల్సిన పోలీసులే (కానిస్టేబుల్ ధనసింగ్ నాయక్ వంటి వారు) ఎమ్మెల్యేకు తొత్తులుగా మారి ఎంపిటిసి లను గదుల్లో బంధించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.వీరి సమక్షంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి,మాజీ ఎంపిపి భర్త చంద్రశేఖర్ రెడ్డి వంటి అనధికార వ్యక్తులు ఎన్నికల హాల్‌లో ఉండి సభ్యులను బెదిరిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.నిబంధనలకు విరుద్ధంగా,భయానక వాతావరణం లో జరిగిన ఈ ఎన్నికకు ఎలాంటి విలువ లేదని,ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ ఎన్నికను రద్దు చేయాలని రంగయ్య డిమాండ్ చేశారు.స్వేచ్ఛాయుతమైన,పారదర్శకమైన వాతావరణంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని,అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే మరియు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని సమన్వయ కర్త మాజీ ఎంపి తలారి రంగయ్య కోరారు.

# ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న: ఆర్య వైశ్యులు



**గోపవరం జనవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్):** పపంచ ఆర్యవైశ్య మహా సభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ గారి జన్మదినోత్సవం పురస్కరించుకొని కడప జిల్లా బద్వేల్ పట్టణంలో పలువురు ఆర్యవైశ్య విలేకరుల ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాధ వృద్ధులకు రకరకాల ఫ్రూట్స్ తినుబండారాలు పంపిణీ కార్యక్రమాలు జరిపారు. అనంతరం అక్కడ ప్రత్యేక కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తదుపరి బద్వేల్ సీమాశీక్ 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు డయాలసిస్ పేషెంట్లకు ఫ్రూట్స్ పండ్లు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో వార్త జర్నలిస్ట్ వల్లంకొండు వెంకటరమణ, ప్రజాశక్తి రిపోర్టర్ మెంట నాగేంద్ర, ఐ ఎన్ బి రిపోర్టర్ కొంజేటి చంద్రశేఖర్, షణ్ముఖ వెలుగు రిపోర్టర్ కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, బాలాజీ గ్రూప్ ఎండి కుప్పం వెంకట సుబ్బారావు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్,పబ్బతి సత్యనారాయణ, వాసవి క్లబ్ ప్రెసిడెంట్. అమ్మ సెల్ పాయింట్ సురేష్ పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,